ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 10, మార్చి 2025 16 పేజీలు



## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

6వ పేజీలో...



# భద్రాద్రి రాములోరి బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు!



కళ్యాణం ఫైల్ ఫోటోస్

## మార్చి 30న మృత్సంగ్రహణం, అంకురార్పణలతో ఉత్సవాలు ప్రారంభం



2వ పేజీలో...

- ఏప్రిల్ 4న ధ్వజారోహణం
- 5న ఎదుర్కోలు ఉత్సవం
- 6న శ్రీసీతారాముల పరిణయం
- 7 రాముల వారి మహాపట్టాభిషేకం
- 12వ తేదీన శ్రీపుష్పయాగములతో బ్రహ్మోత్సవాలు సమాప్తం
- తేదీన ఖరారు చేసిన దేవస్థాన వైదిక కమిటీ
- ఏర్పాట్లలో నిమగ్నమైన దేవస్థాన, జిల్లా అధికార యంత్రాంగం

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే వసంతపక్ష ప్రయుక్త శ్రీరామ నవమి నవాహ్నిక బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు అయ్యాయి. ఇందుకు సంబంధించిన తేదీలను దేవస్థాన వైదిక కమిటీ నిర్ణయించింది. మార్చి 30,2025న విశ్వావసు నామ సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి ఆదివారం నుంచి ఏప్రిల్ 12,2025 చైత్ర పూర్ణిమ శనివారం వరకు వసంత పక్షప్రయుక్త నవాహ్నిక శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ తరుణంలో మార్చి 30 ఉగాది పండగ రోజున సాయంత్రం మృత్సంగ్రహణం, అంకురారోపణలతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.



2వ పేజీలో...

# సబ్సిడీపై సోలార్.. యూనిట్లు

- సోలార్ విద్యుత్ వినియోగం
- పీఎం సూర్య ఘర్ పథకం అమలు
- సోలార్ విద్యుత్ ప్యానళ్ల ఏర్పాటుకు ముందుకు వస్తున్న జనం
- తగ్గనున్న విద్యుత్ బిల్లులు
- సోలార్ వినియోగంతో పర్యావరణానికి మేలు
- జాతీయ బ్యాంకుల నుండి రుణం

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ప్రభాతవార్త

రోజురోజుకు ప్రజల అవసరాలు పెరుగుతున్నాయి. అందుకు అనుగుణంగా విద్యుత్తు వాడకం కూడా పెరుగుతుంది. దీంతో బిల్లులు కూడా ఎక్కువ మొత్తంలో వస్తున్నాయి. వేసవి కాలము ప్రవేశించిందంటే విద్యుత్ వినియోగము రెండు మూడు ఇంత లు పెరుగుతుంది. ఈ క్రమంలో విద్యుత్తు బిల్లులు కూడా పెద్ద మొత్తంలో వస్తున్నాయి. వేసవిలో కూలర్లు, ఏసీలు ఎక్కువగా వినియోగిస్తారు. దీంతో విద్యుత్ బిల్లులు కూడా మండుతున్నాయి. సూర్య రష్మితో విద్యుత్తును



8వ పేజీలో...

# పాత కష్టాలను తెస్తున్న.. కాంగ్రెస్ ప్రభుత్వం

- -గోదావరి పరివాహక ప్రాంతం అంతా ఇసుక మాఫియా
- -ఏప్రిల్ 27న బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు
- -భద్రాచలం నుంచి కార్యకర్తలు అధికంగా రావాలని కేసీఆర్ కోరిక
- -ఎమ్మెల్సీ తాత మధు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : స్వరాష్ట్రం రాక ముందు తెలంగాణ ప్రజలు ఏమైతే కష్టాలు పడ్డారో తిరిగి అవే కష్టాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వస్తుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనమండలి సభ్యుడు, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆరోపించారు. ఆదివారం భద్రాచలం పట్టణం శాంతినగర్‌లో గల ఆ పార్టీ నేత రావులపల్లి రాంప్రసాద్ స్వగృహంలో పాత్రికేయ సమావేశంలో మధు మాట్లాడారు.

## భద్రాద్రి రాములోరి బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు..!

(మొదటి పేజీ తరువాయి..)

ఏప్రిల్ 02వ తేదీన ఉదయం గరుధ పట లేఖనం, తిరువీధి సేవ, సార్వభౌమ వాహన సేవ, 03వ తేదీన ఉదయం భద్రకమండల లేఖనం, సాయంత్రం గరుధ పటావిష్కరణ, గరుధాధివాసం, తిరువీధిసేవ జరగనున్నాయి. 04వ తేదీన ఉదయం అగ్నిప్రతిష్ట, ధ్వజారోహణం, భతుఃస్థానార్చనం, సాయంత్రం భేరీపూజ, దేవతాహ్వానం, బలిహరణం, హనుమద్ వాహన సేవ, 05వ తేదీన సాయంత్రం ఎదుర్కోలు ఉత్సవం, గరుడ వాహన జరగనున్నాయి. అత్యంత ప్రధాన ఘట్టమైన సీతారాముల పరిణయం ఏప్రిల్ 06వ తేదీన ఉదయం 10.30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు జరగనుంది. సాయంత్రం శ్రీరామ పునర్వసు దీక్ష ప్రారంభం, చంద్రప్రభ వాహన సేవ జరగనున్నాయి. అదేవిధంగా 07వ తేదీన ఉదయం రాముల వారి మహాపట్టాభిషేకం, రాత్రి రథోత్సవం జరగనుంది. 08వ తేదీన రాత్రి సదస్యం (మహదాశీర్వచనం), హంస వాహన సేవ, 09వ తేదీన రాత్రి తెప్పోత్సవం, చోరోత్సవం, అశ్వవాహన సేవ, 10వ తేదీన రాత్రి ఊంజల్ సేవ, సింహవాహన సేవ, 11వ తేదీన ఉదయం వసంతోత్సవం, సూర్యప్రభవాహన సేవ, రాత్రి గజవాహన సేవ జరగనున్నాయి. 12వ తేదీన ఉదయం చక్రతీర్థం, సాయంత్రం పూర్ణాహుతి, శేషవాహన సేవ, ధ్వజావరోహణం, ద్వాదశ ప్రదక్షిణలు, ద్వాదశారాధనలు, శ్రీపుష్పయాగములతో బ్రహ్మోత్సవాలు సమాప్తి కానున్నాయి.

బ్రహ్మోత్సవాలలో కారణంగా మార్చి 30వ తేదీ నుంచి ఏప్రిల్ 12వ తేదీ వరకు నిత్యకళ్యాణాలు, దర్బారు సేవలు జరుపబడవని ఈ సందర్భంగా దేవస్థాన యంత్రాంగం తెలియజేశారు. మార్చి 30వ తేదీన ఏప్రిల్ 21వ తేదీ వరకు పవళింపు సేవలు జరుపబడవని, ఏప్రిల్ 22 నుంచి తిరిగి నూతన పర్యంకోత్సవము ప్రారంభం, ఏప్రిల్ 06న శ్రీరామ పునర్వసు దీక్షా ప్రారంభం, మే 03వ తేదీన దీక్షా విరమణ, రథోత్సవం, మే 04న పట్టాభిషేకం జరుగునని, బ్రహ్మోత్సవాల కారణంగా సంధ్యాహారతులు జరుపబడువని, బ్రహ్మోత్సవాలలో ప్రతి రోజు తిరువీధి సేవలు, విశేషవాహన సేవలు జరుగునని పేర్కొన్నారు.

ఈ తరుణంలో దేవస్థాన కార్యనిర్వహణా ధికారి ఎల్.రమాదేవి దేవస్థానాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ఏర్పాట్లలో దేవస్థాన అధికారులు ఎటువంటి అలసత్వం వహించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ సైతం ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను మించేలా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఇటీవల సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో తెలియజేశారు. ఇప్పటి నుంచే జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కార్యాచరణ రూపొందిస్తున్నారు. అధికారులు పూర్తి స్థాయిలో అంచనా వేసుకుని ప్రణాళికలను సిద్ధం చేయాలని, వారి నివేదికలను త్వరిత గతిన పంపాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సైతం భక్తుల రద్దీ దృష్ట్యా సుమారు 2వేల మంది పోలీసు బలగాలతో పటిష్టబందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు.

## సబ్సిడీపై సోలార్ యూనిట్లు

(మొదటి పేజీ తరువాయి..)

ఉత్పత్తి చేసుకునేందుకు సోలార్ విద్యుత్తు ఎంతగానో ఉపయోగపడుతుంది. గత కొంతకాలంగా ఎక్కువ సంఖ్యలో విద్యుత్ వినియోగదారులు సోలార్ విద్యుత్తును వినియోగిస్తున్నారు. ప్రతి సంవత్సరం సోలార్ విద్యుత్తు వినియోగించే వారి సంఖ్య పెరుగుతుంది. ఈ క్రమంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకము అమలు చేస్తున్నారు. సబ్సిడీపై సోలార్ యూనిట్లు అందజేస్తున్నారు. జాతీయ బ్యాంకుల కూడా రుణాలను ఇస్తుండడంతో విరివిగా సోలార్ యూనిట్లు కొనుగోలు చేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సోలార్ ప్యానల్స్ తీసుకున్న వారి సంఖ్య పెరిగింది. ఒకటి నుంచి ఆరు కిలోవాట్ల సామర్థం వరకు ప్యానళ్ల పొందవచ్చు. సూర్యగర్ యోజన పథకం కింద వీటిని ఏర్పాటు చేసుకొని సోలార్ విద్యుత్ను వినియోగించుకుంటున్నారు. దరఖాస్తులు చేసుకోగానే విద్యుత్ శాఖ అధికారులు గృహాలకు వచ్చి పరిశీలించి సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు అనుమతిస్తున్నారు. మరి కొంతమంది సోలార్ ప్యానల్స్ కొనుగోలు చేసుకునేపనిలో ఉన్నారు. ఒక్కో కుటుంబం ఒకటి నుంచి మూడు కిలోవాట్ల సామర్థం కలిగిన సౌర విద్యుత్తు ప్యానల్ లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. కిలో వాట్ సామర్థం గల సౌర విద్యుత్తు ప్యానెల్ ఏర్పాటు చేసుకోవడానికి 80,000 వేల రూపాయలు ఖర్చు కాగా కేంద్ర ప్రభుత్వము 30 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తుంది. రెండు కిలోవాట్ల సామర్థం గల సౌర విద్యుత్తు ప్యానల్ లు ఏర్పాటు చేసుకునేందుకు 1,60,000 ఖర్చుకాగా కేంద్ర ప్రభుత్వము 60 వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చేందుకు ముందుకొచ్చింది. మూడు కిలోవాట్ల సామర్థం తో కూడిన సౌర విద్యుత్తు ప్యానల్స్ ఏర్పాటు చేసుకునేందుకు రెండు లక్షల పదివేల రూపాయలు ఖర్చు వస్తుండగా కేంద్ర ప్రభుత్వము 78 వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వనుంది. మూడు కిలోమీటర్ల సామర్థం కలిగిన ప్యానల్ తో నెలకు 400 నుంచి 500 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి కానుంది. ఐదు కిలోమీటర్ల ప్యానల్ ఏర్పాటు చేసుకుంటే మూడు లక్షల ఇరవై వేల రూపాయలు ఖర్చు వస్తుంది. ఇందులో 78,000 రూపాయలు రాయితీ లభిస్తుంది. నెలకు 600 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. వినియోగదారులు వాడుకున్న తర్వాత మిగిలిన విద్యుత్తు ను విద్యుత్ శాఖ కొనుగోలు చేసుకుని యూనిట్కు మూడు రూపాయల 25 పైసల చొప్పున ఆరు నెలలకు ఒకసారి నగదు చెల్లిస్తుంది. సౌర విద్యుత్తు ప్యానల్స్ ఏర్పాటు చేసుకునే వినియోగదారులు జాతీయ బ్యాంకుల నుంచి రుణం కూడా తీసుకోవచ్చు. ప్యానెల్స్ ఏర్పాటు చేసే కంపెనీ వారు జాతీయ బ్యాంకు అధికారులతో మాట్లాడి ఆయా బ్యాంకుల నుంచి రుణము మంజూరు చేయిస్తారు. తీసుకున్న రుణం బ్యాంకుకు వాయిదాల రూపంలో అనుకున్న సమయంలో చెల్లించాలి. వాయిదాల తేదీల ప్రకారము రుణాన్ని చెల్లించాల్సి ఉంటుంది. సౌర విద్యుత్తు ప్యానల్స్ పొందేందుకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకునే సమయంలో వ్యక్తిగత వివరాలు సెల్ నంబర్, ఓటిపి ఇంటి విద్యుత్తు సర్వీస్ కనెక్షన్ తదితర వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తులను విద్యుత్ శాఖ అధికారులు పరిశీలిస్తారు. ఆ తర్వాత విద్యుత్ శాఖ సిబ్బంది గృహాలకు వెళ్లి పరిశీలించి సౌర విద్యుత్తు ప్యానెల్స్ ఏర్పాటుకు సాంకేతికపరమైన అనుమతులు ఇస్తారు. వినియోగదారులకు ఇష్టమైన కంపెనీని ఎంపిక చేసుకుంటే సదర్ కంపెనీ సిబ్బంది వచ్చి ప్యానెల్స్ ఏర్పాటు చేస్తారు. అనంతరం లబ్దిదారుల ఖాతాలో సబ్సిడీ సొమ్ము జమ చేస్తారు.

సౌర విద్యుత్ వినియోగంతో విద్యుత్ బిల్లులు తగ్గటంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని విలువైన భూగర్భ ఖనిజాలను పరిరక్షించుకోవచ్చని విద్యుత్ శాఖ అధికారులు అంటున్నారు. అధికారులు కూడా ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంతో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తున్నారు. సబ్సిడీపై సోలార్ యూనిట్లు అందజేస్తుండడంతో వినియోగదారులు ముందుకొస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం విస్తృత ప్రచారం చేపట్టారు. ముఖ్యంగా వేసవిలో సోలార్ విద్యుత్ వినియోగము వినియోగదారులకు ఎంతో లబ్ది చేకూరుస్తుంది. ఈ క్రమంలోనే సోలార్ యూనిట్లు కొనుగోలు చేసుకుంటున్నారు.

## రాజనీతి శాస్త్ర విభాగంలో సెమినార్ హాల్ నిర్మాణం ఆదర్శం

**- కేయూ విసి ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి**

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 9 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగంలో పూర్వ విద్యార్థులు స్వంత నిధులతో ఏర్పాటు చేసిన అల్యూమిని సెమినార్ హాల్‌ను ఆదివారం వీసీ ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశానికి రాజనీతి శాస్త్ర విభాగపు అధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ అధ్యక్షత వహించగా వీసీ ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ ఈ విభాగంలో టీచర్స్, స్కాలర్స్, స్టూడెంట్స్, పూర్వ విద్యార్థులందరూ స్వయంగా గతంలో ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని ఆ సమావేశంలో నిర్ణయాలు తీసుకొని స్వయంగా ప్రభుత్వము నుండి ఎలాంటి సహకారం లేకుండా స్వంత నిధులతో సెమినార్ హాల్‌ను నిర్మించడం కాకతీయ యూనివర్సిటీకి ఈ విభాగం ఆదర్శమని, ఈ విభాగంలో ఏ విధంగా అయితే పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి వారికి వారే నిధులు సమకూర్చుకొని పనిచేస్తూ ఉన్నారో యూనివర్సిటీలో ఉన్న అన్ని విభాగాలు కూడా ఇదే రకంగా పూర్వ విద్యార్థుల సహాయంతో అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. విసి రాజనీతి శాస్త్ర అధ్యాపకులను అభినందించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం మాట్లాడుతూ అంబేద్కర్ సూచనలకు అనుగుణంగా పే బ్యాక్ సొసైటీ అనే నినాదాన్ని అందుకొని పూర్వ విద్యార్థులందరూ ముందుకు రావడం అభినందనీయమని రాజనీతి శాస్త్రం నా స్వంత డిపార్ట్మెంట్ అయినందుకు నాకు చాలా గర్వంగా ఉందని, అధ్యాపకుల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆచార్య మనోహర్, ఆచార్య సురేష్‌లాల్, జితేందర్ రెడ్డి, డాక్టర్.జి.కృష్ణయ్య, ప్రొఫెసర్ జి వీరన్న, ప్రొఫెసర్ కె రఘురాం రెడ్డి, హరిప్రసాద్, వడ్లకొండ సత్యనారాయణ, నాగరాజు వాడపల్లి, సారంగపాణి, ఇంద్ల నాగేశ్వరరావు, చి.ర.రాజు, స్కాలర్స్ శంకర్, ప్రశాంత్, బి సురేష్, ప్రసాద్ ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్‌పై అవగాహన

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

స్థలాల క్రమబద్ధీకరణ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ఆదివారం గూగుల్ మీట్ ద్వారా ఆదేశించిన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఎల్ఆర్ఎస్‌పై ఆర్డీఓలు, జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ అధికారులు, పంచాయతీ సెక్రెటరీలతో గూగుల్ మీట్ నిర్వహించి ఎల్.ఆర్.ఎస్.పై అవగాహన పరిచారు. మున్సిపల్ వార్డులలో గ్రామపంచాయతీలలో సమావేశాలు ఏర్పాటు చేసి ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు అవగాహన పరచాలని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గూగుల్ మీట్ ద్వారా ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ప్రతిదరఖాస్తు దారుకు కాల్‌చేసి ఎల్.ఆర్.ఎస్.కు దరఖాస్తు చేసుకోవాలని చెప్పాలన్నారు.మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తుకు రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం ప్రకటించిన 25శాతం రాయితీ వర్తిస్తుందని తెలియపరచాలన్నారు.మండల కార్యాలయ అధికారులు సమావేశం ఏర్పాటు చేసుకొని సిబ్బందికి అవగాహన పరచాలని సూచించారు.ఎల్ఆర్ఎస్ 2020లో 10వేలు చెల్లించిన వారితో పాటు, గతంలో లే అవుట్ చేసి 10శాతం ప్లాట్లు విక్రయించుకోగా మిగతా 90శాతం ప్లాట్లకు మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ చేసుకుంటే ప్రభుత్వం ప్రకటించిన 25శాతం రాయితీ వర్తిస్తుందని తెలియజేయాలని చెప్పారు. మిగిలిన వారు కూడా దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని, ప్రతి ఒక్కఅధికారి భాద్యతగా తీసుకోవాలన్నారు. అందుకు కావల్సిన సిబ్బందిని నియమించుకోవాలన్నారు.రుసుము చెల్లించిన దరఖాస్తును మున్సిపల్ వార్డ్‌సభ్యులు, పంచాయతీ సెక్రెటరీలు పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటారని తెలిపారు.కలెక్టరేట్‌లో మండల కార్యాలయాల్లో, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీల్లో ఎల్.ఆర్.ఎస్. సమాచారాన్ని ప్రచారం చేపట్టాలని, గ్రామపంచాయతీలలో ఫ్లెక్సీలు ముద్రించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. వైడ్ పబ్లిసిటీ ఇవ్వాలన్నారు. ఎల్ఆం.ఎస్ పై ట్రాక్టర్లకు మైక్ ఏర్పాటు చేసి ఆడియో రికార్డింగ్ చేయించి విస్తృత ప్రచారం చేయించాలన్నారు. మున్సిపాలిటీలో బోర్డ్స్ ఏర్పాటు చేయించాలని, ఫ్లెక్సీ పెట్టాలని,ఎల్ఆర్ఎస్‌పై సభలు సమావేశాలు పెట్టి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.ఈ గూగుల్ మీట్‌లో ఆర్డీఓలు వెంకన్న, గోపిరామ్, జిల్లా పంచాయతీ అధికారిణి స్వరూప, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా పట్టణ, గ్రామీణ ప్రణాళిక శాఖ అధికారి వీరస్వామి, ఎంపిడివోలు, తహసీల్దార్ లు, పంచాయతీ సెక్రెటరీ లు పాల్గొన్నారు.

## టీజీ ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 9 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీలో ఆదివారం తెలంగాణ ఎడ్‌సెట్ 2025 (టీజీ ఎడ్‌సెట్ )నోటిఫికేషన్ ను కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి, టీజీ ఎడ్‌సెట్ కన్వీనర్ ఆచార్య బి.వెంకట్రామ్‌రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం కలిసి విడుదల చేశారు. మార్చి 12 నుంచి అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని. జూన్ ఒకటవ తేదీన కంప్యూటర్ బేస్డ్ ఆధారంగా పరీక్ష నిర్వహిస్తామని, మిగతా వివరాలు ఎడ్‌సెట్ వెబ్సైట్లో చూడగలరని కన్వీనర్ ఆచార్య బి.వెంకట్రాం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య సురేష్ లాల్, సోషల్ సైన్స్ డీన్ ఆచార్య మనోహర్, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఆచార్య రామ్నానాథ్ కిషన్, ఆచార్య వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాడు అదృశ్యం.. నేడు మృత్యువాత

*క్రైమ్ ఖమ్మం మార్చి 9 ప్రభాతవార్త*

ఐదు రోజుల క్రితం సుఖం అనే వృద్ధురాలు అదృశమైంది, ఖమ్మం మమత హాస్పిటల్ ప్రధాన గేటు పక్కన మతిస్థిమితం కోల్పోయి ఉంది, ఈనెల 4వ తేదీన అదృశ్యం కోడలు జానమ్మ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది, అదృశ్యం కేసుగా నమోదు చేసిన పోలీసులు ఆదివారం ఖమ్మం ట్యాంక్ బండ వద్ద మృత్యువాత పడిన ఉన్న ఆమె మృతదేహాన్ని కనుగొన్నారు, ఈ మేరకు పోలీసులు మంచి నామ జరిపి పోస్టార్టం అనంతరం మృతురాలి రక్త బంధువులకు అప్పగించి కేసు నమోదు చేసిదర్యాప్తు చేయడం జరిగిందని ఖానాపూర్వర హవేలీ రడం భాను ప్రకాష్ తెలిపారు

# పార్వతి సమేత రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న ప్రముఖులు

**కామేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో కొలువైన పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి కళ్యాణం,జాతర మహోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కామేపల్లి పీఏసీఎస్ అధ్యక్షులు,టీపీసీసీ మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డెపూడి నారాయణరావు స్వామి వారిని ఆదివారం



దర్శించుకున్నారు.గ్రామ పెద్దలు,డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సొసైటీ అధ్యక్షులు



ధనియాకుల హన్మంతరావులు పూజారులతో మేళతాళాలతో ఎదురు వెళ్ళి శాస్త్రోక్తంగా వారికి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.అనంతరం స్వామి వారిని దర్శించుకుని ఖమ్మం జిల్లాలో విశేష ప్రాచుర్యం పొందిన పురాతనమైన దేవాలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, స్వామి వారి కరుణాకటాక్షాలు వల్ల

గ్రామాలు, రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని కోరుకుటున్నామని తెలిపారు.మల్లిబాబా యాదవ్ మాట్లాడుతూ... కాకతీయుల కాలంలో ప్రతిష్టించబడిన పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఎంతో మహిమ గల దేవుడిని ప్రతి సంవత్సరం 4రోజుల పాటు జాతర వైభవంగా జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బానోత్ నర్సింహానాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లిఖార్జునరావు, మద్దినేని రమేష్‌బాబు, ధరావత్ అనురాధ, శీలం పుల్లయ్య, భూక్యా నాగేంద్రబాబు, దిండిగల శబరినాథ్, దొడ్ల వేణు, బత్తుల వీరబాబు, పసుమర్తి సత్యం, కొమ్మినేని అప్పారావు, బత్తుల వీరబాబు, బత్తుల ఉపేందర్, దండగల దేవేంద్ర, దొడ్ల మల్లేశం,



బొగ్గారపు వెంకటేశ్వర్లు, అంబడిపూడి వెంకటేశ్వర్లు,జక్కంపూడి వెంకటేశ్వర్లు,నాగండ్ల జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# పండితాపురం జాతరలో భారీ పోలీసు బందోబస్తు

**పర్యవేక్షించిన అడిషనల్ ఎస్పీ ప్రసాదరావు**

**కామేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆదివారం రాత్రి పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు. బందోబస్తు ప్రక్రియను లా అండ్ ఆర్డర్ ఖమ్మం అడిషనల్ ఎస్పీ ప్రసాద్‌రావు పర్యవేక్షించారు.సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డి,కామేపల్లి ఎస్సై బి.సాయికుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.బందోబస్తులో కామేపల్లి పోలీసులు,కారేపల్లి ఎస్సై రాజారాం తదితరులు



పాల్గొన్నారు.అనంతరం భారీ పోలీసు బందోబస్తు నడుమ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంను అత్యంత సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.

## జాటోత్ జాయ్ లూసీని సన్మానించిన మహిళలు



**కామేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీని మహిళలు అదివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.సూర్యతండా అగేష్ చర్చిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సందర్భంగా లూసీని సన్మానించారు.అనంతరం లూసీ కూడా చర్చిలోని మహిళలను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల ప్రాధాన్యతను వివరించారు.

## వర్గీకరణ తర్వాతే గ్రూప్ 1,2,3 ఫలితాలు విడుదల చేయాలి

**నడిగూడెం, మార్చి 9, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలతో పాటు అన్ని రకాల ఉద్యోగ పరీక్ష ఫలితాలను నిలుపుధల చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయడంతో పాటు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయకుండా రిజర్వేషన్లు కేటాయించకుండా ఉద్యోగ నియామక ఫలితాలను విడుదల చేయడంతో మాదిగ నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తర్వాతనే ఉద్యోగ నియామక ఫలితాలు విడుదల చేయాలని అప్పటివరకు ఫలితాల విడుదలను నిలుపుదల చేయాలని కోరుతున్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు



**కామేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:**

తాళ్ళగూడెం గ్రామానికి చెందిన ముత్యం రామకృష్ణ, మౌనికల కుమార్తె వైష్ణవికి ఓణీల అలంకరణ, కుమారుడు వరుణ్ సాయికి పంచకట్టు వేడుకలను కొత్తలింగాల ధనలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ జిల్లా,మండల నాయకులు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, అజ్మీర రాజు, చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆదూరి ప్రసాద్, ధారావత్ నాగేశ్వరరావు, బొమ్మగాని సత్యం, బి.వెంకన్న, భూక్యా నంద తదితరులు హాజరై వైష్ణవి, వరుణ్‌సాయిలకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## కాంగ్రెస్ నాయకుల హర్షం

**నడిగూడెం, మార్చి 9, ప్రభాతవార్త**

:ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా శంకర్ నాయక్, అద్దంకి దయాకర్లను నియమిస్తూ ఏఐసీసీ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్న వారిని పార్టీ అధిష్టానం గుర్తించిందన్నారు. నియామకమైన ఇరువురు ఎన్నో పదవులను నిర్వహించి పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. వారి నాయకత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు.

# నేరాలు-దారుణాలు

## బ్రహ్మముకు బిజెపి నాయకుల పరామర్శ



**తల్లాడ: ప్రభాతవార్త**

తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం ను తల్లాడ బిజెపి పార్టీ అధ్యక్షుడు చల్లా నాగులు తల్లాడ మండల నాయకులు ఆదివారం తన స్వగృహం నందు కలిసి పరామర్శించారు. ఇటీవలే గుండె శాస్త్ర చికిత్స చేసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న రుద్రాక్ష బ్రహ్మం ను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అధ్యక్షులు చల్లా నాగులు మాట్లాడుతూ రాజకీయాలతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమేనని, ప్రజా సమస్యలు తీర్చుకుంటూనే ఆరోగ్యం కాపాడుకోవాలని త్వరగా కోలుకొని ప్రజా జీవితంలో గడుపుతూ ప్రజా సమస్యలపై పనిచేయాలని మండల అధ్యక్షుడు చల్లా నాగులు సూచించారు. పార్టీలకతీతంగా ప్రజా సమస్యల కోసం పోరాడే వ్యక్తి రుద్రాక్ష బ్రహ్మం, త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలో అడుగు పెట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం రుద్రాక్ష బ్రహ్మ మాట్లాడుతూ పార్టీ ఏదైనా తనను పరామర్శించడానికి అధ్యక్షులు చల్లా నాయకులు మరియు మండల నాయకులు తనను కలిసి పరామర్శించడం సంతోషంగా ఉందని, మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న తర్వాత అధ్యక్షుడిగా మీరు చేస్తున్న సేవలు కార్యక్రమాలు చాలా సంతోషంగా ఉందని ఇలానే పార్టీని మరింత ప్రతిష్టంగా ముందుకు తీసుకెళ్లాలని చల్లా నాగులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయల రమేష్ ,సంగీతం సాయిచంద్,పులి వెంకటేశ్వర్లు,ఉద్దగిరి రామారావు, చౌడ నాగేశ్వరావు,బెల్లంకొండ రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

## కేతినేని హరీష్‌కు సన్మానం



**తల్లాడ: ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ సభ్యుత్వ నమోదులో గణనీయమైన నమోదును సాధించిన టిడిపి రాష్ట్ర నాయకుడు జిల్లాకు చెందిన కేతినేని హరీష్‌చంద్రను ఆపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ ఆదివారం అభినందించారు. ఈ సందర్భంగా సభ్యుత్వ నమోదును ఎంతో ప్రతిష్టఆత్మకంగా భావించిన ఎక్కువ సంఖ్యలో సభ్యుత్వ నమోదు చేయించి తెలంగాణ రాష్ట్రంలో రెండో స్థానంలో అదే విధంగా ఖమ్మం జిల్లాలో మొదటి స్థానంలో నిలిచినా కేతినేని హరీష్‌ను ఆపార్టీ నాయకులు పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బక్కని నరసింహులు అరవింద్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు నడపాలని వినతి

**నడిగూడెం, మార్చి 9, ప్రభాతవార్త:**

సిరిపురం నుండి బరాకత్ గూడెం మీదుగా కోదాడకు గోల్ బస్ నడపాలని ప్రజలు కోరుతున్నారు. నిత్యం ఎంతోమంది విద్యార్థులు, ప్రయాణికులు కోదాడ, మండల కేంద్రమైన నడిగూడెం వెళ్లి వస్తుంటారు. బస్సు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. గోల్ బస్ నడిపితే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. మండలంలో ఎన్నో గ్రామాలు పల్లె వెలుగు బస్సుకు దూరమయ్యాయి అన్నారు. సమయానికి బస్సులు లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. గ్రామాలకు రహదారుల సౌకర్యం ఉన్నప్పటికీ బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# చదువుల తల్లి ఒడిలో ఒక్కటైన పూర్వ విద్యార్థులు

**-ఆత్మీయ సమ్మేళనానికి కదిలి వచ్చిన స్నేహితులు**

**-30 సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు**

**బూర్గంపహాడ్, మార్చి 10 , ప్రభాతవార్త:**
గత 30 సంవత్సరాల క్రితం అనగా 1995-96 సంవత్సరానికి చెందిన 7వ బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం పేరుతో ఒక్కటైన వేళ పండగ వాతావరణం నెలకొంది. మండల పరిధిలోని అంజనాపురం గ్రామం లో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో 1995 ,96 చదువుకున్న సుమారు 25 మంది విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆనాడు చదువులు బోధించిన ఉపాధ్యాయులు యాకూబ్, నరసింహారావు, భారతి, సత్యనారాయణ ఉదయభాస్కర్ ,శైలజ యువతి, సుధామాదేవి లను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మట్టి ముద్దలు లాంటి తమను గురువులు చదువులు బోధించి సక్రమమైన మార్గంలో ప్రైమరీ స్థాయిలో దారి చూపటంతో నేడు వివిధ స్థాయిలో ఉద్యోగాలు చేసుకుంటూ మంచి జీవితాలను గడుపుతున్నామన్నారు. విద్య పట్ల క్రమశిక్షణతో తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను 30 సంవత్సరాల తర్వాత



పూర్వ విద్యార్థుల ఆత్మ సమ్మేళనం పేరుతో గుర్తుచేసుకొని గౌరవంగా సన్మానం చేసుకునే అవకాశం తమకు రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. మారుతున్న కాలంలో చదువులు చెప్పిన గురువులను మరిచిపోయే ఈ రోజులలో 30 సంవత్సరాల క్రితం చదువులు చెప్పిన గురువులను గుర్తించుకొని ఘనంగా సన్మానం చేసుకోవడం తమ పూర్వ విద్యార్థుల అదృష్టమని అన్నారు. నాడు చెప్పిన నీతి మాటలే నేడు మా కుటుంబాలలో ఉద్యోగాల వెలుగులు నింపాయని మరికొందరు ఉపాధ్యాయులు ముందు ఆనంద బస్పాలను విడిచారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ నాడు చదువులు చెప్పటం ఒక కష్టతరంగా ఉండేదని ఆనాడు సౌకర్యాలు ఏమీ లేక నడుచుకుంటూ వచ్చి చదువు చెప్పటం మరి కొంతమంది సైకిల్ పై వచ్చి చదువులు చెప్పిన సందర్భాల్లో ఉన్నాయని ఉపాధ్యాయులు తక్కువ విద్యార్థులు ఎక్కువ ఉండేవారని అయినా సొంత పిల్లలకు చదువులు చెప్పటంలో ఆనందం ఉండేదని అన్నారు. తాము చూపిన మార్గంలో నడిచి మంచి ప్రయోజకులై నేడు తమ ని గుర్తుంచుకొని ఘన సన్మానం చేయటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. విద్య ఒక్కటే దొంగిలించనదని అలాంటి విద్య ప్రతి కుటుంబానికి వెలుగునిస్తుందని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు. నేడు పోటీ ప్రపంచంలో ప్రస్తుతం చదువుకున్న విద్యార్థులు తల్లిదండ్రులను గురువులను మర్చిపోకుండా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశాబావం వ్యక్తం చేశారు. చదువులు చెప్పిన ఒడిలో పూర్వ విద్యార్థుల మధ్య ఇలాంటి అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు సరదాగా గతంలో జరిగిన విషయాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి భోజనాలు చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు చదువులు చెప్పిన గురువులకు పాదాభినందనలు చేసుకొని శాలువాలు కప్పి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రామారావు ,కిషన్ ,శంకర బాబు, భాస్కరరావు, యాలాద్రి, రమేష్, ఆనందరావు, రవి, కృష్ణారావు, రమేష్, ఎంకమ్మ, నాగమ్మ, శ్రీనివాసు, హరిచంద్ర ప్రసాద్, కైకేయి, రాధాబాయి, కళ్యాణి, రాధా, ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు బాబురావు, పద్మ, పూర్వ విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నారీ రత్న అవార్డుకు ఎంపికైన ఏడుగురు భద్రాద్రి మహిళలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సాహితీ, సాంస్కృతిక, సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆమెకు వందనం అనే కార్యక్రమాన్ని విజయవాడలో తలపెడుతూ వివిధ రంగాలలో ప్రతిభ కనపరిచిన మహిళలకు నారీరత్న అవార్డును అందిస్తున్న సందర్భంగా భద్రాచలం నుంచి ఏడుగురు మహిళలను ఆ సంస్థ సీఈఓ కత్తిమండ ప్రతాప్ ఎంపిక చేసారు. సంస్థ జాతీయ మహిళా అధ్యక్షురాలైన చిట్టే లలిత ఎంపికయిన మహిళలకు ఆహ్వానం ఆదివారం అందించారు. ఉపాధ్యాయురాలైన మరింగంటి పద్మావతి సాహితీ సమాజసేవలు చేస్తూ శ్రీశ్రీ కళావేదికకు జిల్లా కన్వీనర్ గా విశేషమైన సహకారం అందిస్తున్నందుకు కృషి చేస్తునందుకు నారీరత్న అవార్డు వరించింది. మార్కెట్ యార్డ్ లో పనిచేస్తున్న కత్తి కనక దుర్గ కవయిత్రిగా ప్రతిభ కనపరుస్తూ శ్రీ శ్రీ కళా వేదిక ప్రధాన కార్యదర్శిగా సాహితీసేవలు చేస్తూ చక్కని తోడ్పాటును అందిస్తున్నందుకు గాను ఆమెను నారీరత్న అవార్డుతో సత్కరించారు. భద్రాద్రి గానకోకిలగా సింగర్ కే. వాణీ రామ్ సంగీత



బోధకురాలిగా, సినీ నేపధ్య గాయనిగా ప్రతిభ కనపరుస్తున్నారు. భద్రాచల పట్టణంలో పిల్లలకు ఉచిత సంగీత శిక్షణతో తీర్చి దిద్దుతున్నారు. శ్రీ శ్రీ కళా వేదికకు కూడా తమ తోడ్పాటును అందిస్తూ విశేషమైన సేవలతో కృషి చేస్తున్నందుకు గాను వాణిని కూడా నారీరత్న అవార్డు వరించింది. జే. నాగలక్ష్మి 32 సంవత్సరాలుగా భద్రాచలం పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ భద్రాద్రి మెలోడీ సింగర్స్ అనే గ్రూపు ద్వారా ఎంతో మంది గాయకులను ప్రోత్సహిస్తూ వెలుగులోకి తీసుకు వస్తున్నందుకు వీరి సేవలను గుర్తించి నారీ రత్న అవార్డ్ వరించింది. ఉపాధ్యాయురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రవృత్తిగా అభ్యుదయ కవిత్వంతో సమాజాన్ని చైతన్యపరుస్తూ శ్రీశ్రీ కళావేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా సాహితీ సేవలు అందిస్తున్నందుకు వీరిని నారీరత్న అవార్డుతో సత్కరించారు. దుర్గాకోమలి బెల్లం కొండ భద్రాచల పట్టణం లో అద్భుతమైన ప్రతిభను కనపరుస్తూ సినిమాపాటల రచయిత్రి గా పేరుపొందిన ఈమెను నారీరత్న అవార్డు వరించింది. ఎర్రం శెట్టి పూర్ణిమ అనే మోటివేషనల్ స్పీకర్, ఉపాధ్యాయురాలిగా కూడా పని చేస్తూ భద్రాచల ప్రాంతంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) లో జిల్లా కమిటీ మెంబర్ గా ఉద్యమాలలో పాల్గొంటూ శ్రీ శ్రీ కళావేదిక కార్యక్రమాలకు తమ సేవలను అందిస్తున్నందుకు ఈమెను నారీరత్న అవార్డు వరించింది. .. భద్రాచలపట్టణంలో వుంటూ సాహితీ కళా రంగాలకు ఎనలేని సేవలు అందిస్తూ నారీరత్న అవార్డును స్వీకరించిన జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టే లలిత అందించిన ప్రోత్సాహాన్ని ప్రశంసిస్తూ ప్రతిభావంతులు, సేవాతత్పరత కలిగిన ఈ మహిళామణులను నారీరత్న అవార్డు వరించడం సంతోషించే విషయమని పట్టణ ప్రముఖులు, శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

# సామాజిక,రాజకీయ,ఆర్థిక సమానత్వంపై మహిళలు ఉద్యమించాలి

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**
మహిళలంతా సామాజిక రాజకీయ ఆర్థిక సమానత్వం పై ఉద్యమించాలని మహిళలపై జరుగుతున్న హింసలను తిప్పి కొట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ పిలుపునిచ్చారు. పీవోడబ్ల్యూ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం భద్రాచలంలోని గిరిజన అభ్యుదయ భవన్లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సు జిల్లా నాయకురాలు కప్పల సూర్యకాంతం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అందే మంగ మాట్లాడుతూ .. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక వేడుక కాదని.. అది ఒక సెలవు దినం కాదని.. దాని




వెనక ఒక కన్నీటి చరిత్ర ఉందని ఈనాటి మహిళా లోకం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. నాడు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం మొత్తం దెబ్బతిని పరిశ్రమలకు పనికి వెళ్లిన వారిని శ్రమదోపిడి చేసి విశ్రాంతి తీసుకుంటే కూడా వేతనం కట్ చేసి ఇచ్చేవారని ఈ శ్రమ దోబిడి నుండి పుట్టిన పోరాట ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని వారన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న నిర్బంధాలపై జరుగుతున్న శ్రమ దోపిడి పై మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని మన హక్కుల కోసం నిలబడాలని పిలుపునిచ్చారు. సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్, పి ఓ డబ్ల్యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ఎస్. భూలక్ష్మి, అరుణోదయ జిల్లా సహాయ కార్యదర్శి జక్కం కొండలరావు, లతా, ఇర్ప సమ్మక్క, కారం శ్రీదేవి, కోట నాగమణి, రజిని, ఆదిలక్ష్మి, రాజమ్మ, కమల తదితరులు పాల్గొన్నారు.




# భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టును ఏర్పాటు చేయండి

**-హై కోర్టు న్యాయమూర్తి నందకు భద్రాచలం బార్ అసోసియేషన్ వినతి**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం కేంద్రంగా అదనపు సెషన్స్ కోర్టును ఏర్పాటు చేయండి అంటూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఫోర్ పోలియో న్యాయమూర్తి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన న్యాయస్థానం న్యాయమూర్తి సురేపల్లి నందకు భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఆదివారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి సెషన్స్ కోర్టు యొక్క ఆవశ్యకతను వివరించారు. సానుకూలంగా స్పందించిన హై కోర్టు న్యాయమూర్తి సురేపల్లి నంద వారం రోజులలో తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినతిపత్రం సమర్పించిన వారిలో అధ్యక్షుడు కోట దేవదానం, జనరల్ సెక్రటరి పుసల శ్రీనివాసాచారి, వైస్ ప్రెసిడెంట్ ఎం.వీ.రమణ, జాయింట్ సెక్రటరి సీ.హెచ్.విద్యధరి, ట్రెజరర్ బండారు రమేష్, లైబ్రరీ సెక్రటరి పెరాల వెంకటేశ్వర్లు, పాపినేని రామంసా, పగడాల కవిత, ఈసీ మెంబర్‌లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో పర్యటించిన బీజేపీ ర్రాష్ నేత రాణి రుద్రమదేవీ

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి ఆదివారం పర్యటించారు. ఆమె మాతృమూర్తి అస్థికలను గోదావరిలో కలుపుటకు వారి కుటుంబ సభ్యులతో వచ్చారు. అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాణి రుద్రమ్మదేవీని భద్రాద్రి జిల్లా, భద్రాచలం మండల కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ, జిల్లా కౌన్సిల్ నెంబర్ నిడదవోలు నాగబాబు, సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్మోహన్ రావు, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, బీజేవైఎం మండల అధ్యక్షులు అన్నం సాయి లక్ష్మణ్‌లు ఉన్నారు.



# ఈ నెల 16న చర్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ ప్రవేశ పరీక్షలు

**భద్రాచలం, ప్రభాతవార్త :**



2025-26 విద్యా సంవత్సరానికి చర్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భద్రాచలంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 16న ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వందన. బిదాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు హెచ్‌టీటీపీ://టీఎస్ఈఎంఆర్ఎస్.సీజీజీ.జీవోవి.ఇన్ అనే వెబ్సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆమె సూచించారు.

# భద్రాద్రి కొత్తగూడెం మహిళా ఉత్పత్తులకు హైదరాబాద్‌లో విశేష ఆదరణ

**- కలెక్టర్ ఆలోచనతో నాలెడ్జి సిటీలో మహిళా ఉత్పత్తుల ప్రదర్శన.**

కొత్తగూడెం, మార్చి 9 - ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ జితేశ్ .వి. పాటిల్ ఆలోచన మేరకు "ఎక్స్ ప్లోర్ భద్రాద్రి కొత్తగూడెం" కార్యక్రమంలో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఉన్న నాలెడ్జి సిటీలో ఓ ఆర్గనైజేషన్ నిర్వహించిన "రన్ ఫర్ హర్" అనే కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మహిళలు పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో 10 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు, 3 కిలోమీటర్ల రన్ నిర్వహించబడింది, ఇందులో సుమారు 1000 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మహిళలు స్వయంగా తయారుచేసిన కరక్కాయ టీ పొడర్, తేనే, ఫ్లేవర్ తేనే, విప్పపూలు, విప్పనూనె, మిల్లెట్స్‌తో తయారుచేసిన మిల్లెట్ బిస్కెట్స్, గిరి ప్రొడక్ట్స్ అయిన సబ్బులు, న్యూట్రిమిక్స్, డ్రైమిక్స్ వంటి వివిధ ఉత్పత్తులు ఆకర్షణీయమైన ప్యాకింగ్‌లో ప్రదర్శించబడ్డాయి. వాటి ఆకర్షణీయమైన ప్యాకింగ్ సందర్శకులను విశేషంగా ఆకర్షించింది. ఈ ఉత్పత్తులను ఈవెంట్‌లో పాల్గొన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వైద్యులు, వివిధ రంగాల్లో ఉన్న మహిళలు విశేషంగా కొనుగోలు చేసి ప్రోత్సాహం చూపించారు. జిల్లా కలెక్టర్ జితేశ్.వి. పాటిల్ ఆలోచనకు మహిళా సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగ జ్యోతి (డీపీఎం), వెంకయ్య (ఏపీఎం) తదితరులు పాల్గొని మహిళల ఉత్పత్తులకు ప్రోత్సాహం అందించారు.





# ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం హేయమైన చర్య

**- తమ మనుగడ కోసమే దుశ్చర్యలకు పాల్పడుతున్నారు : ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైం, మార్చి 9 - ప్రభాతవార్త:



నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకే దుశ్చర్యలకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అమాయక ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఆదివాసీ ప్రజలు తమ జీవనం సాగించడానికి నిత్యం సంచరించే ప్రదేశాలలో మందు పాతరలను అమర్చుతూ వారు ప్రాణాలు కోల్పోయే విధంగా మూర్ఖపు చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. మూడు రోజుల క్రితం చత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కుంజం పాండే తన సోదరితో కలిసి ఉట్లపల్లి అటవీ ప్రాంతంలో కట్టెల కోసం వెళ్లి తిరిగి వస్తుండగా నిషేధిత సిపిఐ మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి తీవ్ర గాయాల పాలయ్యి తన కుడి కాలును కోల్పోవడం జరిగింది. సంఘటన జరిగిన వెంటనే సమాచారం తెలుసుకున్న చర్ల పోలీసులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి ఆమెకు వైద్య చికిత్సలు చేపించడం జరిగిందని తెలిపారు. అమాయకపు ఆదివాసీ ప్రజల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్న మావోయిస్టుల తీరును ఎస్పీ గారు తీవ్రంగా ఖండించారు. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి ఇలాంటి అకృత్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, రవాణా వంటి సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తుంటే, నిషేధిత మావోయిస్టులు అభివృద్ధి నిరోధకులుగా మారి అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే విధంగా చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.



# ఐఎన్‌టియుసి ముఖ్య నాయకుల సమావేశం

రుద్రంపూర్, మార్చి 9 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా పరిధిలో వెంకటేష్ ఖని ఓసిపిని ప్రవేట్ పరం కాకుండా సింగరేణి యాజమాన్యం చేయాలని, వెంకటేష్ ఖని మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు సింగరేణి సంస్థ ద్వారానే నడపాలని ప్రైవేట్ పరం చేసినచో ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి యూనియన్ కొత్తగూడెం ఏరియా ద్వారా ఆందోళన లను చేపడతామని ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సాలెంరాజుకు తెలిపారు. దానికి గాను జి ఎం ఉన్నత అధికారుల దృష్టి తీసుకెళుతున్నామని, సాధ్యమైనంతవరకు మన మిషనరీ మన మాన్ పవర్ తో నడపడానికి చూస్తున్నాంఅని తెలిపారు.

# హైకోర్టు జడ్జికి మొక్కను బహూకరించిన విశ్వామిత్ర చౌహాన్

కొత్తగూడెం టౌన్, మార్చి 9 - ప్రభాతవార్త:



వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా ప్రతిరోజు మొక్కలు నాటుతున్న ప్రకృతి ప్రేమికుడు మూడు విశ్వామిత్ర చౌహాన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నందాను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహుకరించి స్వాగతం పలికారు. వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో గత రెండు సంవత్సరాలుగా ప్రతిరోజు మొక్కలు నాటుతున్నట్టు జడ్జికి వివరించారు. ఇటీవల వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకున్నానని పర్యావరణ పరిరక్షణ కొరకు తాను చేస్తున్న సేవల గురించి జడ్జికి వివరించి ఆశీర్వాదం తీసుకున్నారు. జడ్జి ప్రత్యేకంగా బ్యాగు తెప్పించి ప్రకృతి ప్రేమికుడికి చాక్లెట్ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణ కొరకు ఇంత చిన్న వయసులో మొక్కలు నాటుతున్న చిన్నారిని అభినందించారు భవిష్యత్తులో మరింత మొక్కలు నాటాలని ఆకాంక్షించారు భావితరాలకు విశ్వామిత్ర చౌహాన్ ఆదర్శమని జడ్జి అన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు ప్రత్యేక చర్యలు

**- 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు**

చుంచుపల్లి, మార్చి 9 - ప్రభాతవార్త:



వేసవిలో నాణ్యమైన విద్యుత్ ను అందించడానికి చుంచుపల్లి మండలం లో విద్యుత్ వినియోగం అధికంగా వున్నా ప్రాంతాలలో ఇప్పటివరకు 100 కేవీఏ ట్రాన్స్ ఫార్మర్లు అయిదు, 160 కేవీఏ ట్రాన్స్ ఫార్మర్లు ఒకటి సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఏర్పాటు చేసినారు. జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్ చేతుల మీదిగా బైపాస్ రోడ్‌లో, చుంచుపల్లి తండాలో ట్రాన్స్ ఫార్మర్లను ఛార్జ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో భాగంగా డివిజనల్ ఇంజనీర్ రంగస్వామి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ హేమచంద్రబాబు, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మినరసింహరావు, చుంచుపల్లి మండల విద్యుత్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# ఏకలవ్య ప్రవేశ పరీక్షకు విద్యార్థులు హాల్ టికెట్స్ లను డౌన్లోడ్ చేసుకోవాలి

కొత్తగూడెం టౌన్, మార్చి 9 - ప్రభాతవార్త:



ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరో తరగతికి ప్రవేశ పరీక్ష ఈనెల 16న ఉంటుందని దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈనెల 7వ తేదీ నుండి వెబ్సైట్ నందు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ నిశాంత్ కిష్టావా పేర్కొన్నారు. విద్యార్థులు టీఎస్ ఈఎంఆర్ఎస్ డాట్ సిజిజి డాట్ జివో వి డాట్ ఇన్ అనే వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు .

# ఎస్పీ క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు



కొత్తగూడెం టౌన్, మార్చి 9 - ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలుఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. క్యాంపు కార్యాలయంలో విధులు నిర్వర్తించే మహిళా సిబ్బందితో కలిసి ఎస్పీ సతీమణి మోనిక మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి వారితో అనందాన్ని పంచుకున్నారు.

# అమరజీవి కాసాని పోరాటల స్మరణతో...

**- ఎరుపెక్కిన సుజాతనగర్**

**- ఐలయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన తమ్మినేని వీరభద్రం**

కొత్తగూడెం, మార్చి 9 - ప్రభాతవార్త:

సిపిఎం రాష్ట్ర నాయకులు సుజాతనగర్ మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య సంస్మరణ సభ సందర్భంగా కాసాని ఐలయ్య పోరాటాల నామస్మరణతో సుజాతనగర్ ఎరుపెక్కింది వేలాదిమంది సిపిఎం కార్యకర్తలు ప్రజలు ఎర్రజెండాలు చేతబట్టి జోహార్ కామ్రేడ్ కాసాని అంటూ నినదించారు సిపిఎం రాష్ట్ర నాయకుడైన కాసాని ఐలయ్య జనవరి 25వ తేదీన మరణించారు. సంస్మరణ సభ కార్యక్రమాన్ని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుజాతనగర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం సుజాతనగర్ ప్రధాన రహదారి హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద నుండి సుజాతనగర్ హై స్కూల్ వరకు భారీ ర్యాలీ ,రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు నిర్వహించారు. ఐలయ్య జీవించిన 75 సంవత్సరాలకు గుర్తుగా ఎర్ర చొక్కాలు ధరించిన 75 మంది యువ కార్యకర్తలు ఎర్రజెండాలు చేతబట్టి ప్రదర్శన అగ్రభాగంలో నడిచారు. దారి పొడవునా జోహార్ కామ్రేడ్ కాసాని, వర్గ పోరాటాలు వర్ధిల్లాలి, కాసాని ఆశయాలు సాధిస్తాం, కూలిపోరాటాల యోధుడకు కన్నీటి నివాళి రైతాంగ ఉద్యమ నాయకుడికి జోహార్లు అంటూ నినదించారు. ఆ పోరాటాల సందర్భంగా ఇంటి స్థలాలు పొందిన పేదలు సిపిఎం పోరాటాన్ని, ఆ పోరాటానికి నాయకత్వం వహించిన ఐలయ్యను గుర్తు చేసుకున్నారు. దారి పొడవున కాసాని అయిలయ్య నిర్వహించిన పోరాటాల నామస్మరణతో సుజాతనగర్



వీధులు మార్మోగాయి. సంస్మరణ సభ సందర్భంగా నిర్వహించిన భారీ ప్రజా ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. వేపల గడ్డ నుంచి బహిరంగ సభ స్థలం వరకు వివిధ పోరాటాలలో ఐలయ్య పాల్గొన్న ఫోటోలతోటి ఏర్పాటు చేసిన భారీ కటౌట్లు, హోర్డింగ్ లు సుజాతనగర్ మేజర్ పంచాయతీ తో పాటు వేపలగడ్డ వరకు ఎర్రజెండాలతోటి అలంకరించి సుజాత నగర్ ను పార్టీ శ్రేణులు ఎరుపెక్కించాయి. సంస్కరణ సభ ర్యాలీ అగ్రభాగంలో తమ్మినేని వీరభద్రం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య కే బ్రహ్మాచారి అన్నవరపు సత్యనారాయణ లిక్కి బాలరాజు వేపాకుల శ్రీనివాస్ పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ జిల్లా కమిటీ సభ్యులకు ధర్మ కాసాని, భూక్య రమేష్ దొడ్డ రవి ముదిగొండ రాంబాబు చిరంజీవి ఐలయ్య కుటుంబ సభ్యులు లెనిన్ జ్యోతి పావని తదితరులు ప్రదర్శన అగ్రభాగంలో నడిచారు.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి



పాల్వంచ రూరల్,, మార్చి 9 - ప్రభాతవార్త:

రాష్ట్ర హైకోర్టు జడ్జి సురేపల్లి నందా ఆదివారం పెద్దమ్మతల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదాలతో జడ్జికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ ఈవో, అర్చకులు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలను అందించారు.

# శోభాయమానంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఆదివారం శోభాయమానంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# పాల్వంచలో స్పైసీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం

**- పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



పాల్వంచ టౌన్, మార్చి 9 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణంలో పాపోలు నాగేశ్వరరావు (స్పైసీ నాగేశ్వరరావు) ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన స్పైసీ రెస్టారెంట్‌ను ఆదివారం ప్రారంభించిన సందర్భంగా రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... నిర్వాహకులు సరసమైన ధరలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. స్పైసీ రెస్టారెంట్ గతంలో మంచి పేరుతొ వుందని, మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలనీ ఆకాంక్షిస్తూ, కొత్వాల స్పైసీ నాగేశ్వరరావు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాళ్ళూరి పంచాక్షరయ్య, పాల్వంచ మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు త్ర వెంకటేశ్వర్లు, గంధం నర్సింహారావు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, నాదెండ్ల రంగయ్య, దొప్పలపూడి సురేష్ బాబు, సునీల్ రెడ్డి, గడ్డం రాంబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాములోరికి ప్రత్యేక అభిషేకాలు

పాల్వంచ టౌన్, మార్చి 9 - ప్రభాతవార్త:

పాల్వంచ రామాలయ భజన మందిరంలో పునర్వసు నక్షత్ర సందర్భంగా స్వామివారికి అమ్మవారికి మూలమూర్తులకి పంచామృతాలతో అభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అర్చకులు అయినటువంటి వంశీ కృష్ణ అయ్యగారు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి ఈ కార్యక్రమాన్ని శ్రీరామమయం చేయడం జరిగిందని ఆలయ ఈవో రజినికుమారి, ఆలయ మాజీ ధర్మకర్త చలవాది ప్రకాష్‌లు తెలిపారు.






# పేద ప్రజల బాగోగుల కోసం నిరంతర శ్రామికుడు కాసాని

పాల్వంచ టౌన్, మార్చి 9 - ప్రభాతవార్త:



పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం, వారి బాగోగుల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి కాసాని అని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని సుజాతనగర్ లో ప్రజానాయకుడు, సీపీఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య సంస్మరణ సభను ఆదివారం నిర్వహించారు. ఈ సభలో కొత్వాల మాట్లాడుతూ... నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్న అయిలయ్య అమరజీవి అని అన్నారు. తానూ నమ్మిన సిద్ధాంతం కోసం ఎల్లప్పుడూ పోరాటాలు చేసి ఆయన అమరుడు అయ్యాడని కొత్వాల అన్నారు. ఈ సందర్భంగా కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు కాసాని చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దిశీలీ రాష్ట్ర, జిల్లా నాయకులతోపాటు కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), పాల్వంచ మాజీ శ్రీగిది సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కొత్తగూడెం సహకార సంఘం అధ్యక్షులు మండే హన్మంతరావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, నాయకులు త్రవెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకమండలిలో స్థానికులకు అవకాశం కల్పించాలి

**- విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు**

పాల్వంచ టౌన్, మార్చి 9 - ప్రభాతవార్త:



మండలంలోని పెద్దమ్మగుడి నూతన ఆలయ కమిటీని స్థానికంగా ఉన్న కేశవాపురం, జగన్నాథపురం గ్రామాల ప్రజలను కాదని పార్టీకి కానీ, సేవా కార్యక్రమాలకు సంబంధం లేని కొంత మంది వ్యక్తులను నియమించినట్లుగా తమ దృష్టికి వచ్చిందని, పాలకమండలిలో స్థానికులకే అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. అమ్మవారి ప్రతిష్ట నుంచి నేటి వరకు అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న స్థానికులను కూడా కమిటీలో ప్రాధాన్యత కల్పించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించినామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరారు. పార్టీ వ్యతిరేకంగా, పార్టీ గెలిచిన తర్వాత వచ్చిన వారికే అధికార బలాన్ని ఉపయోగించుకొని వారు పదవులు ఆశిస్తున్నారని, ఆలయ కమిటీలో స్థానికులకు కూడా ప్రతినిధ్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గందం నరసింహారావు, అజ్మీరా రమేష్ నాయక్, ఉడుముల రాము, నరేష్, బండి ఉదయ్‌కుమార్, కలకూరి నగేష్, చింతకాయల నాగేష్, మలిశెట్టి శేఖర్, గంధం వెంగళరావు, రావుల రాకేష్, సంద్యాల మహేష్, రావుల సతీష్, గొర్ల అరవింద్‌కుమార్‌ఉ పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల సమస్యలపై అసోసియేషన్ అధ్యక్షుడి ఫోకస్

సమస్యలను పరిష్కరించాలంటూ మంత్రి సీతక్కను కలిసిన బాదం

బ్యాంకు గ్యారంటీ తొలగించాలి

మేడ్చల్ జిల్లాకు బియ్యం రవాణా నిలిపివేయాలి

**ములుగు, మార్చి 9, ప్రభాతవార్త :**



ములుగు జిల్లాలోని రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించేందుకు అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. గత సీజన్లో ఎఫ్ సి ఐ, సివిల్ సప్లై ల కారణంగా మిల్లర్లు ఆర్థికంగా నష్టపోయిన నేపథ్యంలో నూతనంగా అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బాదం ప్రవీణ్ రైస్ మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి మంత్రి సీతక్క ద్వారా తీసుకెళ్లడం జరిగింది. ములుగు జిల్లాలో 1/70 కారణంగా 2024 25 సంవత్సరానికి ప్రభుత్వం ప్రతిపాదించినటువంటి బ్యాంకు గ్యారంటీ ఇవ్వడంలో మిల్లర్ యొక్క నిస్సహాయతను తెలియ చేయడం, ములుగు జిల్లా నుండి 605 ఎసికెల బియ్యాన్ని మేడ్చల్ జిల్లాకి డెలివరీ చేయలేమనీ స్పష్టం చేయడం జరిగింది. ములుగు జిల్లా కేంద్రం నుండి మేడ్చల్ జిల్లా బిబి నగర్ కు బియ్యాన్ని తీసుకెళ్లాలంటే ఒక ఏసీకే బియ్యానికి రూపాయిలు 50 వేలు ఖర్చు అవుతుందని ఇది మిల్లర్లపై అదనపు భారంగా పడుతుందని ఆయన మంత్రికి తెలిపారు. ఒకవేళ సీఎంఆర్ మిల్లింగ్ కనుక ఆగిపోతే రెండు నెలల వరకు హమాలిలు తిరిగి రారని ధాన్యం చాలా వరకు రంగు మారి సిఎం మార్కు పనికిరాకుండా పోయే ప్రమాదం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కేఎన్ఎమ్ 16 38, ఎంటీయులు 12 24 వెరైటీ ధాన్యంలను పూర్తిగా డ్యామేజ్ అయి ఓ టి ఆర్ అవుటన్ రావడం లేదని ఆయన ఆవేదన చెందారు. మిల్లర్లకు గుది బండగ మారిన ఈ రెండు రకాల ధాన్యం సాగును నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# తాడ్వాయిరోడ్ పనులపై నిర్లక్ష్యం ఎందుకో..?

**తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి౦9 )**



మండల కేంద్రమైన తాడ్వాయిలో చేపట్టే రోడ్డు, డీవైడర్ పనులపై నిర్లక్షం ఎందుకో? అని ప్సయణికులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏజెన్సీప్రాంతమైన తాడ్వాయిలో రోడ్డు అభివద్ధిచేయాలని ప్రభుత్వం నిదులని అయిదేండ్ల కిందట మంజూరిచేసింది. కాంట్రాక్టర్ నిర్లక్షమో నచేసిన పనులకు బిల్లులు చెల్లించకనో కాంట్రాక్టర్ అవస్తలు పడుతున్నారు. అదికారులు కూడ పట్టింపు లేనట్లు గ ఉంటున్నారు. ఈక్రమంలో మండలం పరిలోని ప్రజలు ప్రయణికులు ఇబ్బందులు పడుతున్నారు .వాహనదారులైతె పడరానిపాట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తాడ్వాయిలోని డి ఆర్ డిపో నుంచి హరితాహోటల్ దాకడివైడర్ నిర్మించారు కానిపనులు నాణ్యతా లేకపోవడం ఇటీవాల కురిసిన బారీవర్షాలకు డీవైడర్ పోలీస్ స్టేషన్ నుంచి బస్టాండ్ ,అశ్రమహైస్కూల్, మసీద్, ఈఏరియాలలో ద్వంసమైంది. తిరిగి కొట్టుకపోయిన ప్రదేశాలలో మరమ్మత్తు పనులు చేపట్టలేదు. వాహనదారులకు రాత్రివేళలో యాక్రిడెంట్లు అవుతున్నాయి. అంతేకాకుండా పనులు పూర్తయెతె మండల ప్రజలకు సౌకర్యం కలుగును. కానిబిల్లులు వస్తెనె చేస్తామని కాంట్రాక్టర్ అంటున్నారు. పనులుచేస్తెనె బిల్లులని ప్రభుత్వం పట్టింపు లెనట్లుంది. ఇద్దరిమద్యన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కోట్లాదిరూపాయల పనులు ప్రజలకు ఉపయేగ పడకుండా పోతున్నాయి. ఇదేరోడ్డు పక్కన తాడ్వాయిలో డ్రైనేజి పనులు చేపట్టిన కాంట్రాక్టర్ చక,చకాచేస్తున్నాడు. ఇప్పటికే పనులు ఆలస్యం అయినాయని, తొందరగా చేస్తున్నాడు. కాలువపనులకు అడ్డుగ ఉన్నటువంటి ఇండ్లను మిషన్లతొ కూలగొడుతున్నాడు. ఇప్పటికైన డివైడర్ పనులకు మోక్షం కలిగేనా అనిప్రశ్నిస్తున్నారు.

# అభాగ్యులకు కొండంత అండ...

- "ఆకలి అందరిదీ" గ్రూపు ఆధ్వర్యంలో చేయుత

- పలువురు ప్రశంసలు...

**చింతకాని ప్రభాతవార్త మార్చి 9 :**



పల్లెల్లో నిరుపేదలకు,అభాగ్యులకు కొండంత అండగా ఉండటమే "ఆకలి అందరిది" గ్రూప్ సంకల్పం మని వారు తెలిపారు మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామానికి చెందిన నెమలికొండ వెంకటేశ్వర్లు అనే నిరుపేద కుటుంబాము కుటుంబ జీవనం భారమై పోతున్న విషయాన్ని తెలుసుకున్న ఆకలి అందరిదీ గ్రూప్ సభ్యులు అట్టి కుటుంబానికి అవసరమైన రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులు, దుస్తులు ,దుప్పట్లు, టవల్లను ఆదివారం అందజేశారు ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా "ఆకలి అందరిదీ" అనే గ్రూప్ ని ఏర్పాటు చేసి ప్రతి నెల ఒక నిరుపేద కుటుంబాని ఎంచుకొని వారికి సరిపడేటువంటి వస్తువులను , నిత్యవసర సరుకులను మా గ్రూపు ద్వారా అందించడం జరుగుతుందని వారు తెలిపారు ఇలా అనేక గ్రామాల్లో కుటుంబ పోషణ భారంఅయిపోతున్న అభాగ్యులకు అండగా ఆకలి అందరిదీ గ్రూపు ఉంటుందని వారు కొనియాడారు ఇలా స్వచ్ఛందంగా గ్రూపును ఏర్పాటు చేసి మరింత మందికి సహకారాలు అందించాలనే సంకల్పం ఎంతో గొప్పది పలువురు అభినందించారు ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో అనేక నిరుపేదలను ఆదుకునేందుకు కృషి చేయాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ ప్రారంభోత్సవం చేసిన మంత్రి సీతక్క..

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,**



ములుగు జిల్లా కేంద్రంలో పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క,జిల్లా ఎస్పీ డా. శబరీష్. పి ఐపీఎస్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి ప్రారం భోత్సవం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పోలీస్ అధికారులతో సమావేశాలు నిర్వహించేందుకుగాను కాన్ఫరెన్స్ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే జిల్లాలో నేషనల్ హైవే ఉన్నందున రోడ్డు ప్రమాదాలు తగ్గేందుకు కృషి చేయాలని, యువత మత్తు మాదకద్రవ్యాల బారిన పడకుండా గంజాయి సరఫరా జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, మహిళలపై జరిగే నేరాలలో నేరస్థులతో కఠినంగా వ్యవహరించాలని అన్నారు, జిల్లాలో రోడ్డు భద్రత, మత్తు మాదక ద్రవ్యాల పై ప్రజలలో అవగాహన కలిగించేలా జిల్లా పోలీస్ యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. అలాగే ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో మహిళలపై జరిగే నేరాలను నివారించడంలో ములుగు జిల్లా పోలీస్ ముందుందని అన్నారు. అలాగే రోడ్డు భద్రత పై ప్రజలలో అవగాహన కలిగించే విధంగా వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. మత్తు మాదక ద్రవ్యాల పై ప్రజలలో అవగాహన కలిగించే విధంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసు నినాదాన్ని అనుసరిస్తూనే నేరస్తులతో మాత్రం కఠినంగా వ్యవహరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, అడిషనల్ ఎస్పీ సదానందం, ములుగు డి.ఎస్.పి రవీందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ములుగు జిల్లా సిఐ లు, ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.




# రహదారుల నిర్మాణానికి రూ.9.90 కోట్లు నిధులు మంజూరు చేసిన డిప్యూటీ

**మధిర మార్చి 9 ప్రభాతవార్త :**



మధిర మండలంలో రహదారుల నిర్మాణానికి గాను రూ.9.90 కోట్లు డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కిం ద వంగవీడు కృష్ణాపురం గ్రామాలకు బీటీ రోడ్లను మంజూరు చేసారు. వంగవీడు గ్రామానికి రూ.4.40 కోట్లు, కృష్ణాపురం గ్రామానికి రూ2. 20 కోట్లను మంజూరు చేసారు. అలాగే ఆత్కూరు గ్రామంలోని పిల్లిగుట్టల వరకు బిటి రోడ్డు నిర్మాణానికి గాను రూ.3.30 కోట్లు మంజూరు చేశారు. ఈ మేరకు పనుల ప్రారంభం సంబంధించి భూమి పూజ కార్యక్రమాలు నిమిత్తం ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాల కమిటీల నాయకులతోపాటు గ్రామస్తులతో స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ, మధిర నియోజకవర్గంలో రహదారుల నిర్మాణాలతో పాటు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు డిప్యూటీ సీఎం మద్రాసు సభ్యులు మల్లు భట్టి విక్రమార్క లక్ష్యంతో కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామాలను అనుసంధానం చేయడం ద్వారా మధిర నియోజకవర్గ పరిధిలో రైతాంగానికి ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలను కల్పించడం ద్వారా జిల్లా కేంద్రంతో పాటు అంతరాష్ట్ర రహదారులను అనుసంధానం చేయడం తద్వారా నియోజకవర్గ అభివృద్ధికి పరోక్షంగా కృషి చేయడం జరుగుతుందని సూరంశెట్టి పేర్కొన్నారు. గత ప్రభుత్వకాలంలో నియోజకవర్గంలో అభివృద్ధి విధులు మంజూరులో తాత్సారం జరిగిందని, ప్రస్తుతం మధిర నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గం భట్టి విక్రమార్క పనిచేస్తున్నారని అన్నారు. పిల్లిగుట్టల వద్ద ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఎన్నో ఏళ్లుగా ప్రజలు రహదారి నిర్మాణాన్ని కోరుకుంటున్న గత పాలకులు స్పందించలేదని ప్రస్తుతం ఈ రహదారి నిర్మాణానికి 3.30 కోట్లు మంజూరు చేయడం భట్టి విక్రమార్క ప్రజల ఆకాంక్షలకు అభివృద్ధికి ఏ విధంగా పనిచేస్తారు అనేది వెళ్లడవుతుందని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దారా బాలరాజు పేర్కొన్నారు. ఈ పనులను త్వరలోనే భూమి పూజలు చేసి ప్రారంభించనున్నారని నాయకులు పేర్కొన్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, వేల్పుల చెంచయ్య ఆత్మ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి కర్నాటి రామారావు, వంగవీడు గ్రామ శాఖ అధ్యక్షులు ఓబుల కృష్ణారెడ్డి, ఓబుల లక్ష్మారెడ్డి,ఆత్కూరు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లె పోగు సత్యనందం . మీనుగు చైతన్య. గ్రామస్తులు బైరావబొట్ల వెంకట రామ నరసయ్య బిక్కి శ్రీను తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురు పేకాట రాయుళ్ళ అరెస్టు

**మధిర మార్చి 9 ప్రభాతవార్త :**

మధిర పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వైరా నది పరివాహక ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఆ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి ఆరుగురు వ్యక్తులతో పాటు వారి వద్ద నుండి ఐదు సెల్ ఫోన్లు,రూ 2700/లు స్వాధీనం చేసుకున్నట్లు మధిర టౌన్ ఎస్ హెచ్ ఓ కొట్టే రిత్విక్ సాయి (ఐపిఎస్) తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై చంద్రశేఖర రావు , ట్రైని ఎస్సై రోహిత్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాత కష్టాలను తెస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-గోదావరి పరివాహక ప్రాంతం అంతా ఇసుక మాఫియా
-ఏప్రిల్ 27న బిఆర్ఎస్ రజితోత్సవ వేడుకలు
-భద్రాచలం నుంచి కార్యకర్తలకు అధికంగా రావాలని కేసీఆర్ కోరిక
-ఎమ్మెల్సీ తాత మధు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

స్వరాష్ట్రం రాక ముందు తెలంగాణ ప్రజలు ఏమైతే కష్టాలు పడ్డారో తిరిగి అవే కష్టాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వస్తుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనమండలి సభ్యుడు, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆరోపించారు. ఆదివారం భద్రాచలం పట్టణం శాంతినగర్‌లో గల ఆ పార్టీ నేత రావులపల్లి రాంప్రసాద్ స్వగృహంలో పాత్రికేయ సమావేశంలో మధు మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు పడుతున్నారని, సొంత పార్టీ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి పేరు మర్చిపోతున్నారని అన్నారు. కాంట్రాక్టర్ కమిషన్లు, ఇసుక దందాలే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు అని, రాష్ట్రంలో ఏ గ్రామంలో కూడా 30మందికి పైగా రైతు రుణమాఫీ కాలేదని, కాంగ్రెస్ వస్తే కష్టాలు కొనితెసుకున్నట్లనేది ప్రజలకు అర్థమవుతుందని వ్యాఖ్యానించారు. మళ్లీ పాత రోజులు పల్లెల్లో దర్శనమిస్తున్నాయని, యూరియా బస్తాల కోసం చెప్పులు లైన్లో పెట్టి నిలబల్సిన పరిస్థితి వచ్చిందని, పదేళ్ల తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో హైదరాబాద్ నగరంలో ఒక్క వాటర్ ట్యాంక్ కూడా రాలేదు ఇప్పుడు హైదరాబాద్ నగరం ఎటు చూసిన వాటర్ ట్యాంకులు దర్శినిస్తున్నాయని అన్నారు. గోదావరి పరివాహ ప్రాంతమంతా ఇసుక వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా సాగుతుందని ఆరోపించారు. ఇసుక మాఫియా మీద ఉన్న ప్రేమ ప్రజల మీద కాంగ్రెస్ సర్కార్‌కు లేదని, రూ.2వేల పెన్షన్‌ను, రూ. 4వేలకు పెంచుతామని చెప్పి పింఛను పెంచే ఆలోచన లేకుండా కాలయపన చేస్తుందని, కాంగ్రెస్ రాష్ట్ర సచివాలయం ముందు కాంట్రాక్టర్లు ఆందోళన చేపట్టారు అంటే తెలంగాణ రాష్ట్ర పరువు కాంగ్రెస్ ప్రభుత్వం నడి బజార్లో తీసివేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో పేద గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన కేసీఆర్ కిట్టు ఎందుకు ఇప్పుడు ఇవ్వడం లేదని స్వరాష్ట్రంలో నాటి ఉమ్మడి రాష్ట్ర సీఎం వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఏర్పాటుచేసిన ఆరోగ్య, శ్రీ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కేసీఆర్ కొనసాగించారని, ఇంకా మరిన్ని నిధులు కేటాయించారని గుర్తు చేశారు. ఉత్తర తెలంగాణ అంతా నీళ్ల లేకుండా ఎండిపోతుందని, నీళ్ల కోసం మరో పోరాటం



చేసే సమయం ఆసన్నమవుతుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల కష్టాలపై టీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సిద్ధించిన బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజితోత్సవ వేడుకకు బిఆర్ఎస్ సిద్ధం అవుతుందని, ఏప్రిల్ 27న లక్షలాదిమంది మధ్య వరంగల్ నగరంలో బహిరంగ సభ జరగబోతోందని, తెలంగాణ రాష్ట్ర ప్రజల పార్టీగా బహిరంగ సభ చేయడానికి ప్రజలందరూ కృషి చేయాలని అన్నారు. ఇటీవల జరిగిన ముఖ్య నేతల సమావేశంలో పార్టీ అధినేత కేసీఆర్ భద్రాచలం గురించి ప్రత్యేకించి ప్రస్తావించారని, ఇక్కడి కార్యకర్తలకు అధిక రావాలని కోరారని అన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో.కన్వీనర్ రేపాక పూర్ణచంద్రావు, మండల సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, మండల నాయకులు అయినలా రామకృష్ణ,గోసుల వెంకట శ్రీనివాస్, చిట్టిమల్ల అనిల్, మహిళా నాయకులు పూజల లక్ష్మీ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య సేవలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నంద

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఫోర్ పోలియో న్యాయమూర్తి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన న్యాయస్థానం న్యాయమూర్తి సురేపల్లి నంద ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ భద్రాచలంను చేరుకోగా భద్రాచలం కోర్టు న్యాయమూర్తి శివనాయక్, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్‌లు పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. కోర్టు ఆవరణలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మొక్కను నాటారు. కోర్టు ఆవరణంను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. అక్కడి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి బయలు దేరారు. దేవస్థానం ఆవరణం వద్దకు వచ్చిన న్యాయమూర్తి నందకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమెంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై విజయలక్ష్మి, ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట దేవదానం, సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవం

-భక్తులతో కిట కిట లాడిన ఆలయం
-ఆలయంలో పూజలు చేసిన డాక్టర్ మట్ట

సత్తుపల్లి మార్చి 9 ప్రభాతవార్త :

సత్తుపల్లి లోని ద్వారకాపురి కాలనీ ఏడవ రోడ్లో నూతనంగా నిర్మించిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి దేవాలయ కమిటీ బాధ్యులు ద్రోణం రాజుమల్లికార్జున శర్మ ప్రతిష్ట కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ గ్యాస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాగాల చంద్రారెడ్డి ట్రస్టు అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్ తదితర ప్రముఖులు పెద్ద ఎత్తున కృషి పట్టుదల ఫలితంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించి సుందరంగా తీర్చిదిద్ది





అంగరంగ వైభవంగా ఆదివారం ప్రతిష్ట మహోత్సవా లు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఆలయ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా గత నెల 28వ తేదీ నుంచి ఆలయ ప్రాంగణంలో వివిధ పట్టణాల నుంచి వచ్చిన 20 మంది రుత్వికులతో హోమాల్లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో యోగశాలను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున సామియాలను నిర్మించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక సౌకర్యాలను కమిటీ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా తెల్లవారు జాము నుండి ఆలయంలో అర్చకుల వేదమంత్రాలు, మేళ తాళాల మధ్య ప్రసన్న వెంకటేశ్వర స్వామి విగ్రహంతో పాటు, గరుడమంతుడు, ఆంజనేయస్వామి, గణపతి, ద్వార పాలకులు, ధ్వజస్తంభం, ఆలయ శిఖర కలశాలను ప్రతిష్ఠించారు. ఈ ప్రతిష్ట వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. అదేవిధంగా ప్రతిష్ఠకు సత్తుపల్లితో పాటు చుట్టుపక్కల గ్రామాలనుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై పోటెత్తారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం బారికేట్లు ఏర్పాటు చేసి స్వామివారి దర్శనాన్ని భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు హాజరై స్వామివారి నీ దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ బాధ్యులు రాగాల చంద్రారెడ్డి, ద్రోణం రాజు మల్లికార్జున శర్మ, వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్, కమిటీ సభ్యులు, భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలక్కుండా ఏర్పాట్లు చేశారు.



# ఎమ్మెల్యే మట్టా రాఘమైకు వరించిన అరుదైన పదవి

-స్టేట్ లెవెల్ ఐ పవర్ విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్ నియామకం
-సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

సత్తుపల్లి మార్చి 9 ప్రభాతవా ర్త :



సత్తుపల్లి నియోజకవర్గ మహిళా డైనమిక్ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేట్ లెవెల్ ఐ పవర్ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులుగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసినందుకు సత్తుపల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద విజయకుమార్లు నియోజకవర్గంలో ప్రజా అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజా సేవకు అంకితమైన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేట్ లెవెల్ ఐ పవర్ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నియమించడం జరిగింది. ఈసందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, చల్లగుల్ల నరసింహారావు, తోట సుజలా రాణి ,దొడ్డ శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, కమల్ పాషా, గ్రాండ్ మోలాలి, పింగళి సామ్యూల్ ,పలువురు ప్రముఖులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇండియా గెలుపు పట్ల యువత సంబురాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ 2025 కప్‌లో భాగంగా ఆదివారం ఇండియా – న్యూజిల్యాండ్ జట్ల మధ్య జరిగిన హోరా హోరీ క్రికెట్ పోటీలో ఇండియా జట్టు విజయం సాధించడంతో దుమ్ముగూడెం మండల యువత లక్ష్మీనగరంలో



ఘనంగా సంబురాలు నిర్వహించారు. జాతీయ జెండాలను చేత పట్టుకుని బైక్‌ర్యాలీ నిర్వహించి బాణా సంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, ఎం.డీ. మస్తాన్‌వలీబేగ్, గోసుల వెంకట్, రామారావు, శివ, పవన్, సత్యనారాయణ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ మాఫియా ఆగడాలను అరికట్టాలి

**రౌండ్ టేబుల్ సమావేశంలో బి.యస్.పి జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు**



**ఖమ్మం మార్చి9, ప్రభాతవార్త:**
ఖమ్మంలో ప్రైవేట్ మెడికల్ మాఫియా ఆగడాలను అరికట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఖమ్మం నగరంలో కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులకు పేద ప్రజలు వివిధ రకాల అనారోగ్య సమస్యల మీద వస్తే ఆసుపత్రి యాజమాన్యాలు అవసరం లేకపోయినా అడ్డగోలుగా రోగ నిర్ధారణ పరీక్షలు చేయడం, ఉన్న రేట్లకు పది రేట్లు అదనంగా బిల్లు వసూలు చేయడం, అమాయక రోగుల దగ్గర అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య వృత్తితో సంబంధం లేనటువంటి కొంతమంది వ్యక్తులు కొన్ని మేనేజ్మెంట్ హాస్పిటల్స్ ఏర్పాటు చేసి అమాయక రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, మల్టీ స్పెషాలిటీ , సూపర్ స్పెషాలిటీల పేర్లతో కొన్ని ప్రవేట్ ఆసుపత్రులు లక్షలలో బిల్లులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి వారిపై తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి మెడికల్ మాఫియా కు పాల్పడుతున్నటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణా రావు .. మాట్లాడుతూ నగరంలో అక్రమ అబార్షన్స్ దారుణంగా జరుగుతున్నాయని, కడుపులోనే శిశు బాలికలను హత్య చేస్తున్నారని, ఈ రకమైన చర్యలకు పాల్పడుతున్నటువంటి వారిపై అన్ని రకాల ప్రజా సంఘాలు, అన్ని పార్టీలు కలిసి ఐక్యంగా ఉద్యమించి అక్రమ అబార్షన్స్ ను అరికట్టడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్ అయితగాని శ్రీనివాస్ గౌడ్, అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్, ఎల్.హెచ్.పి.ఎస్ నాయకులు బి.బద్రు నాయక్,రవిచంద్ర చౌహాన్, కిషన్ నాయక్, బహుజన్ కమ్యూనిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు కె రాంబాబు, వీరనారిమనుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్రబాయి,ఆప్ పార్టీ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు, పీపుల్స్ జేఏసీ ఖమ్మం జిల్లా కన్వీనర్ దేవిరెడ్డి విజయ్, వసుపులేటి నాసరయ్య, కొట్టే సుధాకర్,టి.జె.యస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు రాజేందర్, ఎం.సురేష్, పెళ్లూరి విజయ్ కుమార్, అంతోని.సురేష్ డక్కలి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లెపొంగు విజయ్ కుమార్, గౌరవ సలహాదారులు కర్రీ కృష్ణ, నాయకులు బుర్ర ఉపేందర్, దారెల్లి రమేష్,మట్టే నాగేశ్వరరావు,గంధం వంశీ, నరసింహారావు, ప్రవీణ్ పాల్గొన్నారు.

# కృత్రిమమేధ నేటి విద్యా వ్యవస్థకి మంచిది కాదు



**విలువలతో కూడిన విద్య బోధన అవసరం**

**మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ**



**ఖమ్మం విద్యా విభాగం మార్చి 9, ప్రభాత వార్త:**
కృత్రిమమేధ నేటి విద్యావ్యవస్థకి, సామాజానికి మంచిది కాదని, విలువలతో కూడిన విద్య వ్యవస్థ భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండాలని మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ జెడి లక్షీ ్మనారాయణ పేర్కొన్నారు.స్థానిక పుట్టకోటలో శ్రీచైతన్య గ్లోబల్ క్యాంపస్ లో శ్రీచైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఫ్యూచరిస్టిక్ గ్లోబల్ ఎడ్యుకేషన్ బియాండ్ బౌండరీస్ అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ లక్షి ్మనారాయణ పాల్గొని ప్రసంగించారు.... అంతర్జాతీయ విద్యా ప్రమాణాల ద్వారా నేటి తరం విద్యార్థులు వారి లక్ష్యాలను సునాయాసంగా అధిగమించే విధంగా ముందుకు సాగాలని, ప్రస్తుత మారుతున్న విద్యా ప్రమాణాలకు అనుగుణంగా సీ.బీ.ఎస్.ఈ. కేంబ్రిడ్జ్ గ్లోబల్ ఎక్స్పోజర్ కోసం విద్యార్థులకు అంతర్జాతీయ విద్యను అందించడానికి ఏర్పాటు చేసిన శ్రీచైతన్య గ్లోబల్ క్యాంపస్ ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు.ఈ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన ప్రతి అంశాన్ని, విద్యార్థులను సూక్ష్మంగా పరిశీలించానని, ఇలాంటి ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే పాఠశాలను నిర్మించిన తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీమల్లెంపాటి శ్రీధర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. విద్యార్థులలో సృజనాత్మకత మేదో ఉత్సుకత ప్రేరేపించడం ద్వారా అంతర్గత క్రమశిక్షణ అవగహన రెండింటిని అభివృద్ధి పరచటంతో పాటు, పోటీ ప్రపంచలోని సవాలను ఎదుర్కొనేందుకు విద్యార్థుల విజయాన్ని నిర్ధారించడానికి ఒక అసాధారణమైన అభ్యసన శైలిని ప్రవేశ పెడుతున్నామని అన్నారు. పాఠశాలల ఎగ్జిక్యుటివ్ డైరెక్టర్ మల్లెంపాటి సాయిగీతిక మాట్లాడుతూ ఫ్యూచర్ పాత్ వేస్ ఆరు మార్గాలతో 21వ శతాబ్దపు నాయకులుగా ఉండేందుకు క్రక్స్, కంపానియన్, ఎన్రిచ్మెంట్, ప్రిపరేటరీ, లీడర్షిప్ ప్రావీణ్యతతో రూపొందించబడుతుందని, ఇది విద్యార్థులను అన్ని రంగాలలో నిష్ణాతులుగా తీర్చిదిద్దడానికి ఉపయోగంగా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, శ్రీచైతన్య విద్యాసంస్థల ఎ.జి.యం.లు, కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్స్, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**

# ఎల్.ఆర్.ఎస్.పై అవగాహన సమావేశం

**జిల్లా రిజిస్ట్రార్ రవీందర్‌రావు**

**ఖమ్మం, మార్చి 9, ప్రభాతవార్త**
స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశానుసారం ఎల్.ఆర్.ఎస్. ను అనుసరించి రిజిస్ట్రేషన్ లకు సంబంధించిన విధివిధానాలపై అవగాహనకు నేడు (సోమవారం) స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా రిజిస్ట్రార్ ఎం. రవీందర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సమావేశం సోమవారం ఉదయం 9.00 గంటల నుండి చేపడుతున్నట్లు, ఇట్టి సమావేశంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వెంచర్ల యజమానులు, ప్లాట్ల యజమానులు, దస్తావేజు లేఖరులు హాజరుకావాలని జిల్లా రిజిస్ట్రార్ అన్నారు. ఈ సమావేశంలో రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన అధికారులు పాల్గొని ఎల్.ఆర్.ఎస్. పై పూర్తి అవగాహన కల్పిస్తారని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రిజిస్ట్రార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తుంబూరు దయాకర్‌రెడ్డి

**రఘునాదపాలెం మార్చి 9 ప్రభాతవార్త**



రఘునాథపాలెం మండలంలోని కొర్లబోడు తండ గ్రామపంచాయతీలో భూక్యా శంకర్‌బుజ్జి దంపతుల పెద్ద కుమారుడు భూక్యా భావ్సింగ్ వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబురు దయాకర్ రెడ్డి గారు పాల్గొని పట్టు వస్త్రాలతో నూతన వధూవరులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఈర్లపూడి మాజీ సర్పంచ్ దేవ్ సింగ్, రఘునాథ పాలెం మండల ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్ భూక్యా చిన్నయ్య నాయక్..,నీతి వెంకన్న,భూక్యా వేంగల్,భాస్కర్, రవి, క్రిష్ణ, మాల్సుర్, భీమా మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులోఆరుగురు పేకాట రాయుళ్లు

**క్రైమ్ ఖమ్మం మార్చి 9 ప్రభాతవార్త :**
అజ్ఞాత వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు పేకాడుతున్న అదుపులో తీసుకున్న సంఘటన ఇది. ఖానాపురం హవేలీ పోలీసుల కథనం ప్రకారం ఆదివారం ఖమ్మం పొదిలి లక్షీ ్మ నగర్ నాగార్జునసాగర్ కాలువ కట్ట పక్కన ఖాళీ స్థలంలో పేకాడుతున్నవారు పట్టుబడ్డారు, నమ్మదగిన సమాచారం మేరకు వారి వద్ద నుండి రూ 17,వీ90 స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

## బీజేపీ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 9ః



మణుగూరు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం మహిళలను ఘనంగా సన్మానించారు. సింగరేణి ఔట్‌సోర్సింగ్ కార్మికురాలు చల్లా నర్సమ్మ, వీరజయహర్షినిలను శాలువాతో పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ మాజీ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, బీరా రమేష్, గుంటక వెంకటేశ్వర్లు, బి.వెంకట్, బి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి రుణం తీర్చుకున్న కూతుర్లు

పినపాక ప్రభాత వార్త, మార్చి 9:



చనిపోయిన తల్లికి అంతా తామై కూతుర్లే పాడే మోసి,తలకొరివి పెట్టి రుణం తీర్చుకున్న ఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది.మండల పరిధిలోని ఏల్చిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నుతి అనసుర్య (70) గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా కూతుర్లే అప్పులు చేసి చికిత్స చేయించుతున్నారు. చికిత్స తీసుకుంటున్న క్రమంలో పరిస్థితి విషమించి అనసూర్య మృతిచెందింది. కొడుకులు లేకపోవడంతో కూతుర్లు నాగమణి, రమణ తలకొరివి పెట్టి కొడుకులు లేని లోటు తీర్చి తల్లి రుణం తీర్చుకున్నారు. సంఘటన చూసిన వారు కంటతడి పెట్టారు.

## కొండపర్తికి కోటి వెలుగులు

**తాడ్వాయి ప్రభాతవార్త(09 మార్చి)**

ఓ మారుమూల కు గ్రామం రాష్ట గవర్నర్ యాదిలో పడటం ఎంతో అదృష్టమని జిల్లావ్యాప్తంగా చర్చించుకుంటున్నారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలానికి కూతవేటు దూరంలో ప్రదానరోడ్డుకు 5 కిలోమిటర్లు ఉంటున్న కొండపర్తి గిరిజన గ్రామం ఇక్కడ దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి సమస్యలతో సతమతం అవుతున్నారు. అమాయక గిరిజనులు ఎవరికి ఏమి చేప్పుకోలేక అడవితల్లి ఒడిలో పెరిగారు ఉద్యోగం ఉపాది ప్రభుత్వ పథకాలు తెలువదు. రాష్టగవర్నర్ యాదిలో కొండపర్తి,,!!ఈగ్రామం రాష్టగవర్నర్ జిష్ణుదేవ్ శర్మ యాదిలో పడింది.ఎలాంటి అభివెద్దిలేని ఓమారుమూల గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్దిచేయలని నామథిలో ఉందని శిశు,సంక్షేమ, గిరిజనశాఖల మంత్రిసీతక్క చెవినపడింది. కొండపర్తి పేరుచెప్పెను. సీతక్కమాటలకు ఏకీభవించిన గవర్నర్ ఒకె అనిగ్రీన్ సీగ్నల్ ఇచ్చెను.నెలవ్యవదిలోనె ఆగ్రామంలో పనులకు శ్రీకారంచుట్టెను. లక్షలాదిరూపాయలతో కమ్యూనిటి భవనం,అంగన్ వాడిభవనం పోలాలకు సాగునీటికోసం ఒక్కొక్కటి సోలార్ ప్రాజెక్టును నిర్మాణం పూర్తయింది రెండుపంటలు సాగుకు ఆస్కారం కలిగింది. గిరిజనభూముల్లో బంగారం పండుతుంది. నెలవ్యవదిలో జరిగిపోయాయి ఐటిడిఏ ఏ ద్వార పనులు చకచక సాగుపోయాయి. ఇకమిగిలింది ఇందిరమ్మ ఇండ్లు,శంఖుస్తాపన, ప్రదానరోడ్డు నుంచి ఊరిలోకి తార్ రోడ్డు దీనికి భూమిపూజ ఉంది ఎల్లుండి ఈనెల 11 గవర్నర్ కొండపర్తి సందర్సన ఉంది. సీతక్కకృషితోనె మా ఊరుకు అభివృద్ది!! సీతక్కకృషితోనెమా ఊరుకి అభివృద్దని గ్రామస్తులంతా ముక్తకంటంతో చొబుతున్నారు. ఒకటెమిటి ఇంతటి అభివృద్ది పనులు రాష్టంలొ మరెక్కడా చూడలేదంటున్నారు. ఆ ఊరిలొ ఏ సమస్యలేదు యువకు కూడ ఉపాది పనులు చూయించారు మహిళాసంఘాలకు స్వయం సాయక రుణాలు వడ్డీనివి ఇచ్చి ఉపాదివరంగా పనులు చూయించారు.రాష్టగవర్నర్ ఈపనులను చూసెందుకు ప్రారంబానికి ఈనెల 11 కొండపర్తి వస్తున్నారు. ఊరంతా సంబరపడుతున్నామని అంటున్నారు .కని,విని ఎరుగని పనులు చేశారు. ఊరిని పోలీసులు రెండురోజుల ముందుగానె అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికె కలెక్టర్ నాలుగు దపాలసందర్సించి చూశారు. గవర్నర్ టీమ్ బృందం రెండుదపాలుగ వచ్చిపనులను పరశీలించి గవర్నర్ రాకకు దారులు సుగమం అయ్యాయి.

## అన్నిరంగాల్లో మహిళలు ఎదగాలి

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో డాక్టర్ సంఘమిత్ర**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 9ః



మహిళలు అన్నిరంగాల్లో ఎదగాలని మణుగూరు పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ సంఘమిత్ర అన్నారు. మణుగూరు మండలం సంతోష్‌నగర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. అత్యాధునిక ప్రపంచంలో మారుతున్న కాలంతో పాటు మహిళలు అగ్రగామిగా ఎదగాలన్నారు. పురుషులకు ధీటుగా మహిళలు కూడా తమ సత్తా చాటుతూ ఆర్థికంగా, సామాజికంగా ఉన్నతస్థాయికి చేరుకుంటున్నారని అన్నారు. సోషల్‌మీడియాలో మహిళలపై వివిధ రకాల వేధింపులు, మోసాలు అధికమవుతున్న నేపథ్యంలో వాటిని అరికడుతూ స్వీయ జాగ్రత్తను పాటిస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం టీజీపీడబ్ల్యూఆర్‌జేసీ ప్రిన్సిపాల్ బి.రాణి, మణుగూరు ఏరియా హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షురాలు కొడిపల్లి శ్రీలత మాట్లాడుతూ.. మహిళల సాధికారత కోసం కృషిచేసిన ఎంతోమంది గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకుంటూ ముందుకు సాగాలన్నారు. అంబేద్కర్ సేవాసమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తొలుత కేక్ కట్‌చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవాసమితి మహిళలు కరుణ, స్వరూపా, కల్పన, సువర్ణ, శైలజ, స్వరూపారాణి, భద్రమ్మ, నాగమణి, సునీత, శ్రీకల, సంధ్య, శృతి, స్రవంతి, తిరుపతమ్మ, విజయ, ఉప్పలమ్మ, ప్రియాంక, ఉష, కవిత, రజిత, శాంతి, శ్రావణి, సుప్రజ, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తర్వాతనే ఉద్యోగ అర్హత ఫలితాలు ప్రకటించాలి

**- ఎమ్మార్పీఎస్ పినపాక నియోజకవర్గ ఇన్‌చార్జి బోయిళ్ల వెంకటేశ్వర్లు మాదిగ**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 9ః



రాష్ట్రప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తర్వాతనే వర్దీకరణ బిల్లును ప్రవేశపట్టి ఆమోదం తెలిపి ఉద్యోగ అర్హత ఫలితాలు ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ పినపాక నియోజకవర్గ ఇన్‌చార్జి బోయిళ్ల వెంకటేశ్వర్లు మాదిగ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీల ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల డప్పుల ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాదిగ, మాదిగ ఉపకులాలకు వర్గీకరణ చేసి న్యాయం చేస్తామని చెబుతూ గ్రూప్–1, 2, 3, హాస్టల్ వార్డెన్ ఉద్యోగ ఫలితాలను ప్రకటిస్తామని నిర్ణయించడం మాదిగ, మాదిగ ఉపకులాలకు అన్యాయం చేయడమేనన్నారు. ఎస్సీల వర్గీకరణను మూడు గ్రూపులుగా కాకుండా ఏ, బీ, సీ, డీ నాలుగు గ్రూపులుగా విభజించాలన్నారు. రాష్ట్ర క్యాబినెట్‌లో ముగ్గురు మాదిగ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలని, జస్టిస్ షమీమ్ అక్తర్ కమీషన్‌లోని అవకతవకలను సవరించాలన్నారు. మహాజననేత, పద్మశ్రీ మందాకృష్ణమాదిగ పిలుపులో భాగంగా మాదిగల డప్పుల ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ము హుస్సేన్ మాదిగ, మోదుగ వెంకటేశ్వరరావు మాదిగ, బోయిళ నర్సింహారావు మాదిగ, చిట్యాల రజిత మాదిగ, పొడుతూరి కళ్యాణ్‌మాదిగ, రాము మాదిగ, కొండయ్య మాదిగ, శ్రీరామ్మూర్తి మాదిగ, రాజు మాదిగ, రవి మాదిగ, లక్ష్మణరావు మాదిగ, రమేష్ మాదిగ, పోతురాజు మాదిగ, నర్సింహారావు మాదిగ, నవీన్ మాదిగ, ప్రకాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## పూజారి జ్యోతికి విమెన్ ఐకాన్ అవార్డు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 9ః



మణుగూరుకు చెందిన గాయని పూజారి జ్యోతికి విజ్డమ్ ఛారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో విమెన్ ఐకాన్ అవార్డును అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హన్మకొండలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు అవార్డు ప్రధానం చేసినట్లు ఆమె ఆదివారం తెలిపారు. ఈ అవార్డు తనకు మరింత బాధ్యత పెంచిందని, అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని ఆమె తెలిపారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టరీత్యా చర్యలు

**- మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 9ః



అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టరీత్యా నేరమని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఎవరైనాసరే అక్రమంగా ఇసుక రవాణా చేసినా, నిల్వలు ఉంచినా, మైనింగ్ రూల్స్, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ ఇసుక తరలింపు, నిల్వలు చేసినవారిపై క్రిమినల్ కేసులు నమోదుచేసి అట్టి వ్యక్తులను బైండోవర్ చేయడం కూడా జరుగుతుందన్నారు. వాహనాలు సీజ్‌చేసి కోర్టుకు తరలిస్తామన్నారు. ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా జరిగినట్లు, నిల్వలు ఉన్నట్లు తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందజేయాలన్నారు. అక్రమ ఇసుక రవాణాను నిలువరించడానికి ప్రజలు కూడా పూర్తి సహాయసహకారాలు అందించాలని ఆయన తెలిపారు.

## మాజీ చైర్మన్ పిడమర్తి రవిని కలిసిన సిద్దెల తిరుమలరావు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 9ః



మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు, ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవిని ఆదివారం హైదరాబాద్‌లోని హైమత్‌నగర్‌లో మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు కలిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.కరణ్, బీఎస్‌ఎఫ్ కన్వీనర్ బి.సురేష్, ఎల్.రాంప్రసాద్, ఎల్.రవీందర్, సాయికృష్ణ, ఇంద్రకిరణ్, రవికాంత్, హరీష్‌మాదిగ, జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

టేకులపల్లి, మార్చి 9, ప్రభాతవార్త:



మండలంలోని గంగారం పంచాయతీ సంపత్ నగర్ గ్రామంలో వెలిసిన గిరిజన బాలాజీ ఆలయం వద్ద వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా జరిగింది. కొండపల్లి గోపాలరావు కిషన్ రజిత దంపతులు నిర్వహణ ముఖ్య అతిథిగా పాల్గొన్న గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాంకుడోత్ హాథిరామ్ నాయక్ విశిష్ట అతిథిగా మున్సిపల్ కమిషనర్ అలివేలు మంగతాయారు డి ఆర్ డి ఓ పీడీ శ్రీనివాసులు హాజరై అంగరంగ వైభవంగా గిరిజన బాలాజీ స్వామివారి కళ్యాణం తిలకించారు శ్రీ రంగం అజయ్ సాయి చక్రి శ్రీ రంగం విజయ్ సాయి చక్రి అయ్య గారులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండలం ఆళ్లపల్లి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పూజలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు అనంతరం కళ్యాణం తిలకించారు తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఉపాధ్యాయులు నాయకులు ఇస్లావత్ బాలు నాయక్, బానోత్ మోహన్ ,సోమ్లు నాయక్ ,బీజేపీ జిల్లా నాయకులు బాలాజీ నాయక్, మండల అధ్యక్షులు శంభు నాయక్, నగేష్ ,బాలు, మహిళలూ ,యువతి యువకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాని విజయవంతం చేశారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

టేకులపల్లి, ప్రభాతవార్త:

ముర్రేడు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకున్న ఘటన టేకులుపల్లి మండలంలో జరిగింది. టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం కారుకొండ క్రాస్ రోడ్ వద్ద అక్రమంగా తరలిస్తుండగా ఇసుక ట్రాక్టర్లు ను పట్టుకుని పి ఎస్ కి తరలించడం జరిగింది.

## జాతీయ మాల మహానాడు మహిళా జిల్లా కమిటీ ఎన్నిక

బూర్గంపహాడ్, మార్చి 10, ప్రభాత వార్త :



జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా బోడ దివ్య, మద్దేటి జయ లను నియమించినట్లు జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణ మూర్తి తెలిపారు. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గంలోని బూర్గంపాడు మండలం, కృష్ణ సాగర్ గ్రామంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి అధ్యక్షతన జరిగిన జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి జిల్లా మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులను నియమించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా అధ్యక్షురాలుగా పినపాక నియోజకవర్గం లోని బూర్గంపాడు మండలం కృష్ణ సాగర్ గ్రామానికి చెందిన బోడ దివ్య ను జిల్లా అధ్యక్షురాలుగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా భద్రాచలం నియోజకవర్గం, భద్రాచలం పట్టణానికి చెందిన మద్దేటి జయలను నియమించినట్లు ఆయన తెలిపారు. వీరి ఇరువురు గత ఐదు, ఆరు సంవత్సరాలుగా జాతీయ మాల మహానాడు ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బలోపేతం కోసం కృషి చేశారని కొనియాడారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులు దివ్య, జయ మాట్లాడుతూ తమపై నమ్మకంతో అధ్యక్ష, కార్యదర్శులు గా నియమించిన జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ కార్యదర్శి, జిల్లా ఇన్ ఛార్జ్ అసోద భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లాలో జాతీయ మాల మహానాడు సంఘాన్ని పటిష్టం చేయడం కోసం శక్తి వంచన మేర కృషి చేస్తామని వెల్లడించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జాతీయ మాలమహానాడు ను బలోపేతం చేసే దిశలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి నూతన కమిటీలను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల మాల మహానాడు అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు, సీనియర్ నాయకులు బేతం బాబు, ఆన్తోటి నాగరాజు, ఉసిల్ల రాజేష్, గడేసుల జ్యోతి, గడేసుల మాధవి, బల్ల చంద్రకళ, నల్ల సరోజిని, ఎడ్ల మేరీ, పిల్లి సుశీల, ఉండేటి సుగుణ, పిల్లి పుష్ప, గుర్రం సావిత్రి, ఉల్లోజు కుమారి, గడేసుల సామ్రాజ్యం, కందుకూరి చిన్నక్క, సర్వేశ్వరరావు, బల్ల సందీప్, ఎడ్ల రాజు, ఎడ్ల శ్రీను, పిల్లి నాని, బొజ్జ ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

## రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభను జయప్రదం చేయండి

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:



ఈనెల 11న ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే సిపిఐ(ఎం ఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి, ప్రతిఘటన పోరాట రథసారథి అమరుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)9వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం పోస్టర్లను ఆవిష్కరించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు, ఎండి. రాసుద్దిన్ మాట్లాడుతూ చార్ మజుందార్ రాజకీయాలతో ప్రభావితమై డిగ్రీ 3వ సంవత్సరం చదువుని వదిలేసి అజ్ఞాత జీవితం చేపట్టాడని అన్నారు. కామ్రేడ్ రవన్న అప్పటినుండి 2016 మార్చి 9న తుది శ్వాస వదిలే వరకు 47సంవత్సరాలు కఠోర రహస్య జీవితాన్ని గడిపాడని అన్నారు. అతివాద, మితవాదానికి వ్యతిరేకంగా రవన్న పోరాడారని అన్నారు. అలాంటి వారి గొప్ప ఆశయాలను కొనసాగించే వరకు మనమంతా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ అధ్యక్షులు డి. మోహన్ రావు నాయకులు కొండపల్లి శ్రీనివాస్, ఆదేర్ల అంజయ్య, బాలు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దూలుగొండ తల్లి జాతర తేదీలు ఖరారు

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



ఈసం వంశీయుల ఇలవేల్పు దూలుగొండ తల్లి జాతర ఈనెల 19, 20, 21, తేదీలలో గుండాల మండలం రోల్లగడ్డ గ్రామంలో వైభవంగా జరుగుతోందని ఈసం వంశీయులందరూ రాష్ట్రవ్యాప్తంగా వచ్చి ఇంటి దైవాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని కోరికలు తీర్చుకోవాలని కోరారు, రోల్లగడ్డ గ్రామంలో క్రీడ పోటీలు వాలీబాల్ , ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయ కార్యక్రమాలు ఉంటయాన్నారు, దూలుగొండ తల్లిని గద్దెలెక్కించే సమయంలో ఎదురీతలు కార్యక్రమంలో తల్లి మహిమలను అందరం చూడవచ్చు ఆదివాసి ప్రజలందరూ మరియు ఇతర ప్రజలందరూ కూడా ఈ జాతరకు వచ్చి ముక్కులు చెల్లించుకుని కోరికలు తీర్చుకోవాల్సిందిగా కోరారు. జాతర నిర్వహణ కమిటీ, ఈసం నరసింహరావు తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పలు అభివృద్ధి పనులకు నేడు ఎమ్మెల్యే శంకుస్థాపనలు..

ఇల్లందు, మార్చి 9, ప్రభాతవార్త:

మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి కొరకు 3 కోట్ల రూపాయల నిధులు మంజూరు కాగా వివిధ పనులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య నేడు శంకుస్థాపనలు చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము తెలిపారు. ఉదయం 8 గంటలకు బుజ్జాయిగూడెం, 9 గంటలకు రాఘబోయిన గూడెం, 11 గంటలకు సత్యనారాయణపురం, 12 గంటలకు మామిడి గుండాల గ్రామాల్లో పర్యటిస్తారని అన్నారు. భోజనం అనంతరం 2 గంటలకు సిసి రోడ్లకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

టేకులపల్లి, మార్చి 9, ప్రభాతవార్త:



టేకులపల్లి మండల కేంద్రంలోని కుప్పు స్వామి కాలనీలో లలితా దేవి గ్రూప్ మహిళల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. మహిళలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు మహిళ పరిమితులకు శాలువాలతో సన్మానించారు అనంతరం మహిళలు వివిధ నృత్యాలతో సందడి చేశారు.

## ఏజెన్సీ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలి

**- ఆదివాసీ సంక్షేమ పరిషత్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర**

గుండాల, మార్చి9 ప్రభాతవార్త:



జిల్లా లోని దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టు నిర్మాణం వలన పినపాక, కొత్తగూడెం, ఇల్లందు, భద్రాచలం నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పినపాక, భద్రాచలం, కొత్తగూడెం ఇల్లెందు నియోజకవర్గ ప్రాంతాల్లోని రైతులు సాగునీరు అందుతుందని ఎంతో ఆశపడ్డరు కానీ వారి ఆశ నిర్వీర్యం చేస్తూ, ఏజెన్సీ ప్రాంతానికి చుక్క నీరు కూడా ఇవ్వకుండా తెలంగాణ పాలక ప్రభుత్వం ఈ ప్రాంత నీళ్ళను తరలిస్తూ ఖమ్మం లోని పొంగులేటి భూములకు, సత్తుపల్లి లోని తుమ్మల భూములకు మరియు మధిర లోని భట్టి భూములకు నీళ్ళను తరలిస్తున్నారు తప్ప మా ఆదివాసి ప్రాంత భూములకు కాదు అని ఆరోపించారు. ఈ ప్రాంత గిరిజన రైతుల హక్కుల ను కాపాడవలసిన ఇల్లందు పినపాక భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యేలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఆదివాసుల రక్షణ కై మాట్లాడకపోగా ప్రభుత్వానికి వత్తాసు పలికే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. కాలువలు తవ్వినా భూమి మనది.... కాని ఒక్క బొట్టు నీటి చుక్క ముట్టలేని మన జిల్లా ప్రజల పరిస్థితి..... ఇవాళ మంత్రుల ఇలాకాలు అయిన ఖమ్మం. సత్తుపల్లి. మధిర. లకు తరలించడం మన జిల్లా రైతంగాన్ని విస్మరించినట్లే.... జిల్లా లో నలుగురు ఆదివాసీ ఎమ్మెల్యేలు ఉండి ఒక్క బొట్టు నీటి చుక్క వారి నియోజక వర్గాలకు తరలించకపోవడం పెత్తందారి వ్యస్థకు తల ఒగ్గిన రీతి కనిపిస్తుంది. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మా జిల్లా కి సీత రామ ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఇవ్వాలి అని మంత్రుల ముందు ఎంతో నిబ్బరంగా డిమాండ్ చేసిన మన ఎమ్మెల్యేలు స్పందించకపోవడం మన అణిచివేతకు పునాదులు బలపడ్డట్టే అని ఆవేదన వ్యక్తం చేశారు. సీతారామ పేరుమీద ప్రాజెక్టు కట్టి మా గోంతే ఎండగొట్టటం ఇది సహించిదే లేదు మన జిల్లా రైతులందరి నీళ్లు అందే వరకు అన్నదాత సుఖీభవ పాదయాత్ర జిల్లా వ్యాప్తంగా చేస్తాం. జిల్లా కార్యాలలు ముట్టడిస్తాం అని హెచ్చరించారు.

# ఈ బిటి రోడ్లకి దిక్కెవరు.!!..?

- వాహన దారులకు ప్రాణశంకటంగా మారిన వైనం
- తరచూ మరమ్మత్తులకు గురౌతున్న వాహనాలు
- పట్టించుకోని అధికారయంత్రాంగం
- రహదారులకు మోక్షం ఎప్పుడో అని ఎదురు చూపులు

దమ్మపేట, మార్చి 9 ప్రభాతవార్త:



మండలంలో గ్రామాలను అనుసంధానం చేస్తూ ప్రారంభించిన బిటి రోడ్లు ప్రాథమిక దశలోనే అర్ధాంతరంగా వదిలేయడంతో ప్రజలకు, వాహన దారులకు ప్రాణశంకటంగా మారింది. మండలంలోని పలు గ్రామాలకు అనుసంధానం చేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ రోడ్డు పనులు తూతూ మంత్రంగా ప్రారంభించి గాలికి వదిలేశారు. దీంతో మండలంలోని రోడ్డు పనులు ప్రయాణీకులకు నరక ప్రాయంగా మారాయి. మండల పరిధిలోని గుత్తవారిగూడెంలో కొల్లు శేఖర్ ఇంటి వద్ద నుండి గొల్లగూడెం రహదారి వరకూ, మల్కారంలో కునుసోత్ లలిత కుమారి తోట దగ్గర నుండి రావుల శ్రీను ఇంటి వరకూ, మల్లారం కాలనీ వద్ద కోర్టు దగ్గర ఆర్అండ్‌బి రోడ్డు నుండి మల్లారం కాలనీ వరకూ బిటి రోడ్లు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరి కాగా కాం ట్రాక్టర్



సదరు రోడ్డు పనులను టెండర్ దక్కించుకొని హుటాహుటీన పనులు ప్రారంభించారు. ఈక్రమంలో గుత్తేదారుడు ఈ రోడ ్లపై మెటల్ పోసి వదిలేశారు. మెటల్ పోసి వదిలేసి ఏడాదిన్నర కావస్తున్నా ఆ రోడ్లపై తారు పోయక పోవడంతో వాహన దారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మెటల్‌పై వాహనాలు నడప లేక ఉన్న రోడ్డు కూడా పాడు చేశారని పలువురు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా నిర్ణీత నిబంధనల మేరకు బిటి రోడ్డు పనులు జరగాల్సి ఉండగా అదేమిపట్టని గుత్తేదారు ఇష్టారాజ్యంగా మెటల్ పోసి వదిలేయడంతో ఆ రోడ్లపై అద్వాన పరిస్థితి నెలకొంది. దీంతో ఈ రహదారిపై ప్రయాణీకులకు నిత్యం నరక ప్రాయంగా మారింది. కాంట్రాక్టర్‌ను అడిగేవారు లేక పోవడంతో సదరు కాంట్రాక్టర్ రోడ్లను వంకర టింకరగా చాలా ఆద్వానంగా పోస్తున్నారని అప్పట్లోనే తీవ్రంగా ఆరోపణలు వినిపించాయి. రోడ్డుపై పోసిన మెటల్ సైతం కొన్ని చోట్ల కొట్టుకుపోవడం, మరికొన్ని చోట్ల గుంతలు పడటం గమనార్హం. అధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో కాంట్రాక్టర్ ఆడిందే ఆట పాడిందే పాటగా ఉందని పలువురు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఈ రోడ్డు పనులు ఎప్పుడు పూర్తవుతాయంటూ ప్రజలు అడుగుతున్నారు. ఏడాది గడుస్తున్నా బిటి రోడ్లకు మోక్షం కలగక పోవడం ఏమిటని, జరిగిన పనుల్లో కూడా ఇంత నాసిరకమా అని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ రోడ్లపై ప్రయాణించే ప్రజలు దాదాపు ఏడాదికి పైగా ఇబ్బందులు పడుతున్నా అధికార యంత్రాంగం వీటిని పూర్తిచేసేందుకు చొరవ చూపక పోవడంపై ప్రజల్లో అసహనం నెలకొంది. కోట్లాది రూపాయల ప్రజాధనం అభివృద్ధికి ఉపయోగ పడేలా చూడాలని, ఈ రోడ్లపై వెళ్ళాలంటే వ్యయ ప్రయాసలకు గురి కావల్సి వస్తుందని వెంటనే సంబంధిత అధికారులు ఈ రోడ్లను పునరుద్ధరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని పలువురు కోరుతున్నారు.




# సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

అశ్వారావుపేట రూరల్, మార్చి 9 ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లాలో జరిగిన సంఘటనను నిరశిస్తూ సిఐటియు అనుబంధ ఆశా కార్యకర్తలు ఆదివారం ప్ల కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ జగిత్యాల దుబ్బరాజన్న జాతర సందర్భంగా ఒడ్డెలింగాపూర్‌కు చెందిన ఆశాకార్యకర్త విధులు నిర్వహించి ఇంటికి వెళ్తుండగా ఓ వ్యక్తి ఆమెను బెదిరించి లైంగిక దాడి చేసిన వ్యక్తి కఠినంగా శిక్షించాలని అన్నారు. గత 18ఏళ్ళుగా ఆ ప్రాంతంలో పేదలకు వైద్య సేవలందిస్తూ ప్రజలకు తల్లో నాలుకలాగ ఉన్న సోదరి ఆశా కార్యకర్తపై ఈ రకమైన దాడి జరగం హేయమైన చర్య అని అన్నారు. ఆశాల రక్షణ కొరకు పటిష్టమైన భద్రత సౌకర్యాలు కల్పించాలని, లైంగిక దాడి చేసిన నిందితునిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కట్ట రాధ, భారతి, నాగమణి, రాజేశ్వరి, యామిని, నాగదుర్గ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు జస్టిస్‌ను సత్కరించిన దమ్మపేట బార్ అసోసియేషన్

దమ్మపేట, మార్చి 9 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోర్ట్‌ఫోలియో జడ్జి, తెలంగాణ హైకోర్టు జస్టిస్ సూరేపల్లి నందాను దమ్మపేట బార్ అసోసియేషన్ తరఫున ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈన ఏపథ్యంలో జస్టిస్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ క్రమంలో దమ్మపేట కోర్టు యొక్క మౌలిక వసతులు, సౌకర్యాలపై చర్చించారు. జిల్లా జడ్జి వసంత్ పాటిల్, దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి భవానిలు పాల్గొనన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఉడతనేని శ్రీనివాసరావు, మారం సతీష్ కుమార్, లక్కినేని నరేంద్రబాబు, ముప్పిడి శ్యామ్ సుధాకర్, గొంది మురళీమోహన్, తిర్నాటి సంజయ్, బాలరాజు, దర్గా వళి, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల వరం ఇందిరమ్మ పథకం

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇల్లు నిర్మించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం మండలం లోని రాఘవపట్నం గ్రామంలో రూ.5 లక్షల అంచనా విలువతో చేపట్టనున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణానికిరాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తో కలసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు.జిల్లా లో మొదటి సారిగా ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశామని అన్నారు.మోడల్ హౌస్‌ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి వారి స్థలాలలో నిర్మించుకోవాలని సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. రామపట్నం గ్రామ ప్రజలు అధికారులకు సహకరించాలని, ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్య క్రమంలో స్వీకరించిన దరఖాస్తు లలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటీ విడత ప్రభుత్వం మంజూరు చేస్తామని అన్నారు. రాఘవపట్నం వాగు ఇసుక కూడా, ఫ్రీగా తెచ్చుకునే విధంగా ఇబ్బంది లేకుండా కూడా ఫారెస్ట్ కూడా క్లియర్ చేస్తాం. ఆ పరిధిలో ఉన్న వాగులో ఇసుకను లోకల్ వాళ్లకు ఇసుక కూడా ఫ్రీగా తెచ్చుకోవచ్చని, సీఎం చెప్పడం జరిగిందని ఆమె అన్నారు. అదేవిధంగా రాఘవపట్నం రోడ్డును కూడా ఈ రెండు మూడు రోజులల్లా ఆ రోడ్డు ను మరమ్మతులు చెప్పిస్తానని మంత్రి అన్నారు. రోడ్డుమీద మంచిగా, పోవడానికి అవకాశం ఉంటది. గ్రామంలో నీటి సమస్య ఉందని నా దృష్టికి వచ్చిందని, బోర్ కూడా మరి మరొకటి వేపిస్తానని, మంత్రి అన్నారు. బోరు సమస్యని కలెక్టర్ రెండు రోజులలో బోర్ వేసే విధంగా చర్యలు తీసుకుంటారని ఆమె అన్నారు. ఇప్పలగడ్డ రాఘవపట్నం గ్రామాలలో బోర్ వేసే విధంగా చర్యలు తీసుకుంటామని,చెప్పేసి గ్రామపంచాయతీలో రెండు అడుగుతున్నారు ఖచ్చితంగా వేస్తాము కానీ ఫస్ట్ అయితే ఇక్కడ మరి మీరు ఎక్కడ వేసుకుంటే అందరు కూడా సెంటర్ ఉండాలి. తర్వాత, జువాలజిస్ట్ ఎవరైనా ఉంటే వారి ద్వారా కూడా సర్వే చేయించుకోండి. బోరుపడే విధంగా సర్వే చేయించారని ఆమె అన్నారు. ఇంకా రాబోయే కాలంలో కూడా మహిళా సంఘాలకు మనం కూడా ఈ మధ్యకాలంలో పెద్ద ఎత్తున ప్రభుత్వంవడ్డీ లేని రుణాలు ఇస్తున్నాం ఇస్తుందని, మహిళలు ఎవరైనా కుట్టు మిషన్లు ఉన్నా కూడా వాళ్లకు బట్టలు కొట్టే అటువంటి పని కూడా నేర్పించడం,వాళ్లకే వర్కులు ఇవ్వడం, ఈ గ్రామంలో రాబోయే కాలంలో ఇక్కడ మీకు ఎవరికైనా భూములు ఉంటే కూడా గోదాములు అలాంటి వాటికి కూడా గవర్నమెంట్ సపోర్ట్ చేస్తా ఉంది. అదేవిధంగా ఇక్కడ ఉన్నటువంటి పిల్లలు కూడా మరి ఏదైనా ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో కూడా ముందంజలోకి వచ్చే విధంగా తప్పకుండా సరి చేస్తామని అనేక రకాలుగా కృషి చేస్తా ఉన్నారు.బస్సు ఫ్రీగానే 200 యూనిట్ల ఇండ్ల కరెంటు ఫ్రీ గాని 500 గ్యాస్ కనెక్షన్ గాని అదే విధంగా రైతు పంట పండిస్తే కూడా 500 బోనస్ గాని ఇట్లాంటివి అన్నీ కూడా పెట్టడంతో పాటు మహిళలకు ఎక్కువ అవకాశాలు ఇయ్యాలని మహిళలను ముందుకు తీసుకు రావాలి. మహిళా సంఘం లో ఉన్న ప్రతి మహిళకు మరి ఎవరైనా ఏమైె చనిపోతే 10 లక్షల వరకు ఇన్సూరెన్స్ ఇస్తామని, నిన్న 44 కోట్ల రూపాయలు అక్కడ నేను మీరందరూ టీవీలలో చూస్తుంటారు మీటింగ్లో, మహిళా సంఘం లో సభ్యురాలుగా ఉండి యాక్సిడెంట్ గా చనిపోతే 10 లక్షలు అది నా శాకనే ముఖ్యమంత్రి ఒప్పుకొని నిన్న చెక్కులు ఇవ్వడం జరిగింది.ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదు చేస్తామని అన్నారు. మృతురాలి కుటుంబానికి సీతక్క అండ.పసర గ్రామానికి చెందిన ప్రాజెక్టునగర్ గ్రామంలో ఏఎన్ఎం గా సేవలు అందిస్తున్న జాకీనపల్లి సురేఖ గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా సహకరిస్తానని వారికి అండగా నిలబడి ఆర్థిక సహాయాన్ని అందించారు. కిరణా షాప్ యజమానికి మంత్రి సీతక్క ఆర్థిక సాయం.పసర గ్రామానికి చెందిన బోళ్ల అశోక్ గత కొద్ది రోజుల క్రితం విద్యుత్ షాక్ తో దగ్ధమై సర్వసం కోల్పోగా వారికి మంత్రి సీతక్క అండగా నిలబడి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ టి.ఎస్ దివాకర్, ములుగు జిల్లా డిఎస్పి రవీందర్, గ్రంధాలయ చైర్మన్,ఎం పి డి ఓ, జోహార్ రెడ్డి, తహశీలదార్ సుజన్ కుమార్ , ఎంపీ ఓ శరత్ బాబు,పసర సిఐ రవీందర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, అదేవిధంగా పసరా ఎస్ఐ అచ్చు కమలాకర్ తన సిబ్బంది తో బందోబస్తు నిర్వహించారు.

# 12న జరుగు ధర్నాను జయప్రదం చేయండి

## సమస్యల పరిష్కారానికి ప్రజలు కదలిరావాలి

వైరా, ఫిబ్రవరి09,ప్రభాతవార్త: వైరా మున్సిపాలిటీ పరిధిలో సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 12న వైరా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద మహా ధర్నాకు సమస్యలతో బాధపడే ప్రజలందరూ కదిలిరావాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శిభూక్యా వీరభద్రం కోరారు. ఆదివారం సిపిఎం బ్రాహ్మణపల్లి శాఖ సమావేశం కొంగర సుధాకర్ అధ్యక్షతన



జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విలీనమైన మున్సిపాలిటీ సమస్యలతో ప్రజలు విలయతాండవం చేస్తున్న ప్రభుత్వాలు అధికారులు సక్రమంగా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ప్రకటించిన అనేక పథకాలకు మున్సిపాలిటీ పరిధిలో పేదలు అనర్హులుగా ప్రకటించిందని, ఇది సరైంది కాదని పేదలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూ.12వేలు పథకాన్ని వర్తింపజేయాలని ఉపాధిహామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజలు నివాస ప్రాంతాల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక దమోలు ఈగలతో ప్రజలు అనారోగ్యాలు పాలవుతున్నారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిపిఎం ప్రజల పక్షాన పోరాడుతుందని కోరారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి పైడిపల్లి సాంబశివరావు, గుత్తా వాసు, చిట్టూరి నాగేశ్వరరావు, కళావతి తదితరులు పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# పంచాయతీలో పడకేసిన పారిశుధ్యం!

## కంపు కొడుతున్న డ్రైనేజీలు పట్టించుకోని గ్రామపంచాయతీ తీవ్రతరమవుతున్న దోమల బెడద అనారోగ్యం పాలవుతున్న ప్రజలు

కారేపల్లి మార్చి 9 ప్రభాతవార్త మండల కేంద్రమైన కారేపల్లి గ్రామపంచాయతీ లో అంతర్ రహదారుల ప్రక్కనగల డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారాయి అడుగడుగునా పారిశుధ్య లోపం స్పష్టంగా కనబడుతుంది కంపు



కొడుతున్న డ్రైనేజీలు దీనికి తోడు విపరీతమైన దోమలతో స్థానిక గ్రామస్తులు అనారోగ్యం పాలవుతున్నారు దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి కారేపల్లి ప్రధాన రహదారి మార్గంలో వైయస్సార్ సెంటర్ సమీపానగల సినిమా హాలు ముందు డ్రైనేజీ మురికి నీరు బయటకు పోయే మార్గం లేక ఖాళీ స్థలంలోనే



నిలిచి ఉండడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి దుర్వాసనను వెదజల్లుతున్న పట్టించుకుని నాధుడే కరువయ్యాడు ఇదే పరిస్థితి ప్రధాన రహదారి మార్గంలో డ్రైనేజీలు పూర్తిగా వ్యర్థాలతో నిండుకొని దారుణంగా తయారైంది డ్రైనేజీలను పరిశుభ్రం చేయకపోవడంతో స్థానికులు అనేక రోగాల పాలవుతున్నారు స్థానిక చాకలి బజారు మార్గంలో రహదారిపైనే మురికి నీరు ప్రవహిస్తుండటం గమనార్హం కొన్ని నెలలుగా సరైన డ్రైనేజీ లేకపోవడంతో రహదారి మార్గం పైనే దుర్వాసన వెదజల్లుతున్న గ్రామపంచాయతీ పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది స్థానిక పంచాయతీల పాలన ముగిసిన తరువాత పంచాయతీ కి ప్రత్యేక అధికారి పాలన వచ్చిన ఏమాత్రం మెరుగుపడకపోవడం విచారకరం ఇటీవల గతంలో పనిచేసిన ఎంపీడీవో చంద్రశేఖర్ పరిశీలించి పనులు ప్రారంభిద్దామని సమయంలోనే బదిలీపై వెళ్లడంతో ఎక్కడ వేసి గొంగళి అక్కడే ఉండిపోయిన చందాల ఆ సమస్య అలాగే ఉన్నది ఇటీవల కారేపల్లి పర్యటనకు వచ్చిన సీఈవో సమస్యల విషయమై చర్యలు తీసుకుంటామని తెలిపిన ఎలాంటి పరిష్కారం జరగలేదు ఇది ఇలా ఉంటే కారేపల్లి ప్రధాన వీధుల్లో భాగమైన బస్టాండ్ సెంటర్ ఇతర ప్రాంతాల్లో డ్రైనేజీలు ఆక్రమించి కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలకు వాహనాలకు ఇబ్బందులు కలుగుతున్న ఏ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వస్తున్నాయి ఆక్రమణ



తొలగించాలని సదరు నోటీసులు ఇచ్చిన తొలగింపు ప్రక్రియ చేపట్టకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా చెప్పవచ్చు ఇప్పటికైనా మండల కేంద్రమైన కారేపల్లి లో స్థానిక ప్రజల ఆరోగ్యాలను రక్షి ంచే క్రమంలో పారిశుధ్య పనులు దోమల నివారణ చర్యలు ఆక్రమణలు తొలగించే ప్రక్రియ మండల అధికారులు చేపట్టాలని స్థానిక ప్రజలు

## రవన్న ఆశయాలను కొనసాగిద్దాం



కారేపల్లి మార్చి 9 ప్రభాతవార్త నిరుపేద బలహీన వర్గాల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన రవన్న ఆశయాలను ప్రతి ఒక్క కార్యకర్త ఆచరించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు. సింగరేణి మండలం పేరుపల్లి గ్రామంలో ఆదివారం తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ. ఈనెల 11 తారీఖున ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఉదయం 11 గంటలకు జరుగు రవన్న సంతాప సభకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రదర్శనను సభను జయప్రదం చేయాలని కోరారు. అనేక ప్రజా ఉద్యమాలకు రవన్న నాయకత్వం వహించి సమస్యల పరిష్కారానికి మార్గదర్శకుడయ్యారన్నారు. ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి వై జానకి అలం గురవయ్య సుగుణ పద్మ నాగేశ్వరరావు కోటయ్య సమ్మయ్య లక్షీ మ్మనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడప లక్ష్మి నరసింహునికి పూజలు



మునగాల మార్చి 9 ప్రభాతవార్త మండల పరిధిలోని కలలో రేపాలలో లక్షీ మ్మ నరసింహని బ్రహ్మోత్స వాల్లో భాగంగా సిరిపురం నుండి రేపాల గ్రామానికి ఆదివారం వచ్చినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు సారి రామయ్య తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పురవీధుల గుండా లక్షీ మ్మనరసింహున్ని తిప్పడంతో గడపగడప పూజలు అందుకున్నారు. వారం రోజులపాటు ఉత్స వాలు నిర్వహించే క్రమంలో గ్రామంలో సందడి వాతావరణం లో భక్తులు వాయిద్యాల మధ్య కోలాటం మధ్య సిరిపురం నుండి రేపాల కు వచ్చిన లక్షీ మ్మనరసింహున్ని ఆలయానికి చేర్చారు. ఈ ఉత్స వాల్లో గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో హాజరు కావడం జరిగింది.

## కమిటీ సభ్యులు ఏకగ్రీవం

చిలుకూరు 9 మార్చి ప్రభాతవార్త గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటీని కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ యూత్ అధ్యక్షులుగా కందుకూరి రాకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ రహీం ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి ఉపాధ్యక్షులు ఎస్కె రఫీ. గోపి కార్యదర్శి గజ్జి నవీన్. లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి పుల్లారావు ఎస్. కె సొందోమియా గుండు వెంకటేశ్వర్లు గంగిరెడ్డి నాగిరెడ్డి కొల్లు నాగయ్య నూక పొంగు గురవయ్య మల్లెపుంగు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# రూ. 10 కోట్లతో అప్రోచ్ రోడ్డు మంజూరు

చిలుకూరు మార్చి 9 ప్రభాత వార్త చిలుకూరు మండలం సీతారాంపురం గుట్టల్లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూలు అప్రోచ్ రోడ్డుకు రూ. 10 కోట్లు మంజూరయ్యాయి ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కార్పోరేట్కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని లక్ష ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మించాలని నిర్ణయించింది ఇందులో భాగంగా రెండో విడతలో కోదాడ నియోజకవర్గ పరిధిలోని చిలుకూరు మండలం సీతారాంపురం గ్రామానికి ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేసింది దీని నిర్మాణ పనులకు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు శంకుస్థాపన చేశారు2.5 కిలోమీటర్లు....సీతారాంపురం




గుట్టల్లో 11 51 సర్వే నెంబర్లు గల ప్రభుత్వ భూమిలో 22 ఎకరాల్లో ఈ ఇంటిగ్రేటెడ్ స్కూలు భవనాలను నిర్మించనున్నారు అయితే ఈ భూమి కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై సీతారాంపురం స్టేజి నుండి హుజూర్నగర్ వైపు అర కిలోమీటర్ దూరంలో జాతీయ రహదారి నుంచి 2.5 కిలోమీటర్లు దూరంలో ఉంటుంది జాతీయ రహదారి నుంచి ఆ పాఠశాల వరకు ఉన్న డొంక రోడ్డు ఉంది ఇక్కడ డబుల్ లైన్ల బిటి రోడ్డు వేసేందుకు ఆరు అండ్ బి శాఖ నుంచి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రూ. 10 కోట్లు మంజూరు చేయించారు యంగు ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలుకు ఇప్పటికే రూ. 250 కోట్లు మంజూరు చేయించారు.రోడ్డుకు నిధులు మంజూరు చేయించాం. ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి కోదాసీతారాంపురం గుట్టల్లో నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలుకు జాతీయ రహదారి నుంచి స్కూల్ వరకు అప్రోచ్ రోడ్డుకు రూ. 10 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు

# మహిళా హక్కుల సాధన కోసమే ప్రపంచ మహిళా దినోత్సవం

మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట.
మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.
వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన మహిళ ఉద్యోగులకు బహుమతుల ప్రధానం.
అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళా ఉద్యోగులకు ప్రశంసపత్రాలు అందుచేత.
రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.





**ములుగు, మార్చి 9, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి పలు రకాల పథకాలు ప్రవేశ పెడుతుందని, ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభోత్సవం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఈ నెల 5, 6 తేదీలలో జిల్లాలోని మహిళా ఉద్యోగులకు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో 16 రకాల క్రీడా పోటీలను నిర్వహించగా విజేతలకు మంత్రి సీతక్క బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచంలో మహిళ లేనిదే లోకం లేదని, మహిళలతోనే ప్రపంచం ఉందని ఆమె అన్నారు. రాష్ట్రంలోని మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇవ్వడానికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరోవ చూస్తున్నారని, మహిళల హక్కుల సాధన కోసం నిర్ణయాలు తీసుకుంటున్నారని వివరించారు. కష్టాలలో ఉన్న మహిళ కుటుంబాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి పలు నిర్ణయాలు తీసుకున్నారని, మహిళలను అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణంతో పాటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఇందిరమ్మ మహిళ క్యాంటీన్ ఏర్పాటు చేయడంతో పాటు పెట్రోల్ పంపు, రైస్ మిల్లులు, సోలార్ పవర్ తయారీ, ఆర్టీసీ బస్సులతో పాటు పలు రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఆర్థిక సాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో పురుషులతో సమానంగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఇప్పటికే 37!! మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, మగ బిడ్డతో సమానంగా ఆడబిడ్డకు హక్కులు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళా సంఘాలకు ఎక్కడలేని విధంగా 21 వేల 635 కోట్ల రూపాయలతో మహిళా సంఘాల గ్రూపులకు నిధులు కేటాయించి పలు పథకాలలో భాగస్వామ్యం చేశామని, డ్వాక్రా గ్రూప్ మహిళలు ప్రతి నెల 5 లక్షల రూపాయల ఆదాయం పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల పాత్ర చాలా ముఖ్యమైనదని, మహిళలకు పెద్దపీట వేస్తుందని, మహిళలు విద్య, ఉపాధి రంగాల్లోముందు ఉన్నారని, సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలనీ, మహిళల సమాన హక్కులను కల్పించడం జరిగింది అన్నారు. సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని, విద్య, ఉపాధి వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఒక మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా మాట్లాడుతూ జిల్లా మంత్రి తో పాటు మేమందరం మహిళలు శక్తివంతంగా ఆత్మస్థైర్యము తో ముందుకు వెళ్తున్నమని, అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో పాటు సమాన పనిచేసి జిల్లా ను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లడానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, డిడబ్ల్యూఓ శిరీష, జిల్లా లోని వివిధ శాఖల మహిళ ఉద్యోగులు, టి జి ఓ, టి ఎన్ జి ఓ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## పెనుబల్లి మండలంలో సండ్ర పరామర్శలు

పెనుబల్లి, మార్చి 09, ప్రభాతవార్త



సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం మండలంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. మండల పరిధిలోని వి.ఎం. బంజర్ గ్రామానికి చెందిన బాణోత్ బాలస్వామి సతీమణి కాంతమ్మ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని సండ్ర పరామర్శించి, కాంతమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, చెక్కిలాల మోహన్‌రావు, చెక్కిలాల లక్ష్మణరావు, మందడపు అశోకకుమార్, పసుమర్తి వెంకటేశ్వరరావు, వంగా గిరిజా, గోవిందరావు, తిరుమలశెట్టి నాగరాజు, అప్పారావు, చిన్నబాబు, మల్లెల శ్రీను, బాబురావు, రాజబాబు, హరీష్ తదితరులున్నారు.

### - కుప్పెనకుంట్ల గ్రామంలో...



కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆవిటి మారేశ్వరరావు ఇటీవల కాలంలో అనారోగ్య కారణాల వలన మృతిచెందగా ఆదివారం జరిగిన దశదిన కర్మలో సండ్ర పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, చెక్కిలాల మోహన్‌రావు, మందడపు అశోక్‌కుమార్, లక్కినేని వినీల్, కొప్పుల గోవిందరావు, కాకా సీతారాములు, గాయం రఘుపతిరావు, కోమటి ప్రసాద్, టివి రామారావు, దొడ్డపనేని రవి, కోట ప్రభాకర్, ఆళ్ళ అప్పారావు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, మరకాల వెంకి, బాలకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ న్యాయ కళాశాల ఏర్పాటు చేయకపోతే ఉద్యమిస్తాం

గోండ్వానా సంక్షేమ పరిషత్ హక్కుల కోసం పోరాడితే కేసులు పెడతారా..
ప్రభుత్వం పై మండిపడ్డ పూనెం సాయి..
ఏజెన్సీ న్యాయ కళాశాల న్యాయమైన డిమాండ్...
గిరిజన ప్రజా ప్రతినిధుల పైన మండిపడ్డ ఆదివాసీ సంఘాలు..
మొక్కజొన్న ఆర్గనైజర్ల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్..



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త:** న్యాయ కళాశాల ఆదిమ తెగల న్యాయమైన డిమాండ్ అని ఆదివాసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. గోండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం ఏజెన్సీ న్యాయ కళాశాల సాధన సదస్సు వెంకటాపురం మండలం లోని కాఫెడ్ గ్రౌండ్ లో జరిగింది. జి ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి గిరిజన ప్రజా ప్రతినిధుల పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదిమ తెగలను విస్మరిస్తున్నాయని ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాయం సత్యనారాయణ, కొర్స నర్సింహా మూర్తి, ఉయిక శంకర్, మైపతి అరుణ్ కుమార్ మండిపడ్డారు. జి ఎస్పీ ముందుకు తెచ్చిన న్యాయమైన డిమాండ్ న్యాయ కళాశాల అన్నారు. ఆదివాసీలను న్యాయ వ్యవస్థలు విస్మ రిస్తున్నా యని పేర్కొన్నారు. దేశంలో అత్యంత అన్యా యానికి గురయ్యేది ఆదిమ తేగలని తెలిపారు. న్యాయ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా ఆదివాసీలు న్యాయ విద్యను అభ్యసించే అవకాశం ఉంటుందని నాయకులు అన్నారు. ఏజెన్సీ నుండి రాజకీయ పార్టీలను తరిమి కొట్టాలని ఆదివాసీ సంఘాల నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివాసీల పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాడులు చేస్తూ ఉంటే ఎందుకు స్పందించడం లేదని నిలిదిశారు.. బహుళజాతి విదేశీ విత్తన కంపెనీలను గిరిజనేతరులు ఏజెన్సీ లోకి తెచ్చి ఆదివాసీ రైతులను దగా చేస్తున్న వారిని వదిలి పెట్టేది లేదన్నారు. కాంగ్రెస్, భారాసా పార్టీలను అడ్డుపెట్టుకొని ఆదివాసీ రైతులను అప్పుల పాలు చేసి ఆత్మహత్యలు చేసుకునే విధంగా దారుణాలకు పాల్పడుతున్న కంపెనీ ఆర్గనైజర్ల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. న్యాయవిద్య ఆదివాసీ సమాజానికి ఎంతో అవసరమని సీనియర్ న్యాయ వాదులు చింత సమ్మయ్య, పర్షిక సోమరాజు అన్నారు. ఏజెన్సీ యువత న్యాయ విద్య పై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ జాతి శ్రేయస్సు కోసం న్యాయ విద్య అభ్యసించి న్యాయం కోసం కోర్టుల్లో పోరాడాలన్నారు. ఏజెన్సీ లో న్యాయం ఆదివాసీ సమాజానికి నేటికి అందడం లేదన్నారు. గోండ్వానా సంక్షేమపరిషత్ ఆధ్వర్యంలో ఏజెన్సీ న్యాయ కళాశాల ఏర్పాటు ఉద్యమం న్యాయమైనదన్నారు. ఈ న్యాయ కళాశాల ఉద్యమ సభలో రాష్ట్ర నాయకులు యాసం రాజు, ఇర్ప ప్రకాష్, జిఎస్పీ వర్కింగ్ ప్రసిడెంట్ పూనేం ప్రతాప్, వాసం నారాయణ, కణితి వెంకటకృష్ణ, తుర్ష చంటి తదితరులు పాల్గొన్నారు.

## చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన సీఐ బండారి కుమార్

**వెంకటాపురం అర్బన్:** ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలం లోని చేయూత ఫౌండేషన్ కార్యాలయం నందున వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెంకటాపురం పోలీస్ తిలీ। అక్బర్ భాష సహకారం తో ది। బండారి కుమార్ ఎస్సై కొప్పుల తిరుపతిరావు చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ బండారు కుమార్ మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినంద్నీయమని చలివేంద్రం ఏర్పాటు చేయటం గొప్ప విషయం అని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సిఐ బండరు కుమార్ అన్నారు. చలివేంద్రానికి ఏర్పాటుకు సహకరించిన తిలీ। అక్బర్ బాషా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ పంజా శశి కుమార్ తిలీ। అక్బర్ బాషా బాలసాని ఆశ్వపతి అన్వర్ సలీం ఖలీల్ పల్నాటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య జిల్లా మహిళా అధ్యక్షురాలుగా గరినే ఉమా...



*కోదాడ, మార్చి 9, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన గరినే ఉమామహేశ్వరి ఏకగ్రీవంగా నియమితులైనట్లు పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయంగా, ఆర్యవైశ్య సామాజికపరంగా నియోజకవర్గంలో గుర్తింపు ఉన్న వైశ్యరత్న గరినే కోటేశ్వరరావు కోడలైన ఉమామహేశ్వరికి జిల్లా స్థాయి అవకాశం రావడం పట్ల పట్టణానికి చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి తనకు అప్పగించిన పదవికి పూర్తి న్యాయం చేస్తానని, మహాసభ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా తెలియజేస్తూ జిల్లాలోని ఆర్యవైశ్య మహిళల ఐక్యతకు కృషి చేస్తానని ఉమామహేశ్వరి తెలిపారు ఆర్యవైశ్య మహిళలను రాజకీయంగా చైతన్య పరిచేందుకు తన వంతు కృషిచేసి సంఘ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఆమె ఎన్నికపై జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి రమేష్, గారినే శ్రీధర్ ,వంగవీటి శ్రీనివాసరావు, పబ్బిశెట్టి సతీష్, దివ్వెల రామారావు, మూడు గుంట్ల శ్రీనివాసరావు, తవిడిషెట్టి నాగేశ్వరరావు, ఓరుగంటి పాండు యాద సుధాకర్, వైశ్య యువజన సంఘ నాయకులు యిమ్మడి అనంత చక్రవర్తి, డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర, ఓరుగంటి నిఖిల్ ,బెలిదే భరత్, వంగవీటి శరత్చంద్ర, అవోప కార్యవర్గం, వాసవి క్లబ్స్ బాధ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎండిన పంట పొలాల్లో వినూత్న నిరసన



*మునగాల మార్చి 9 ప్రభాతవార్త*

ఎండిన పొలాల్లో బైక్ తిప్పుతూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేసిన సంఘటన సూర్యాపేట జిల్లా మునగాల మండలం వేలమర్రి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే గ్రామానికి చెందిన బట్టుపల్లి సుందరయ్య పంట పొలానికి నీరు అందడం లేదని ఎండుతున్న విషయమే చూడలేక ఆవేదంతో ఎండుతున్న పొలాల్లో తన ద్విచక్ర వాహనంతో తిప్పడం జరిగింది. దీంతో వాహనం తిప్పుతున్న సంఘటన సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. గతంలో ఎస్సారెస్పీలో ద్వారా నీటినందించి చివరి భూముల వరకు నీరు రావడంతో పంట పొలాలు సశ్యామలంగా పండినాయి అన్నారు. ఈ రబి సీజన్ తొలుత నీటినందిస్తామని షెడ్యూల్ ఖరారు చేసినప్పటికీ చివరి దశకు వచ్చేసరికి అందించకపోవడంతో పొట్ట దశలో పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం ఇప్పటికే పెట్టిన పెట్టుబడులు పూర్తిస్థాయిలో నష్టపోయే అవకాశం ఉందని రైతులు ఈ నీటి విడుదల చేయటంతో బోర్లు బావుల భూగర్భ జలాలు తగ్గి పెట్టిన పంటలు పండించలేని పరిస్థితి నెలకొందని రైతులు బాధను వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపరించిందన్నారు. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి ఎల్లని స్థితిలో ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నీటి విడుదల లో సరైన నిర్ణయం తీసుకొని రైతులకు ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## డప్పుల ప్రదర్శన

*నేలకొండపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:*



ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ఉద్యోగ నియామకాలు చేపట్టవద్దంటూ ఎమ్మార్పీఎస్, ఎంమ్మెస్పీ. పిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆదివారం నేలకొండపల్లి నందు డప్పుల ప్రదర్శన నిర్వహించారు. స్దానిక పాతబస్టాండ్ నుంచి పిఎస్ ఆర్ సెంటర్ వరకు వారు డప్పుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంమ్మెస్పీ. పిహెచ్పిఎస్ నాయకులు పగిడికత్తుల వీదయ్య, పొట్టపింజర బాలస్వామి, మాదాసు వెంకన్న, చెరుకుపల్లి రాజేష్ , తోళ్ళ సురేష్, తోళ్ళ వెంకన్న, రాయబారపు గురవయ్య, తోళ్ళ వీరస్వామి, పగిడికత్తుల వినయ్, తోళ్ళ వీరబాబు, పల్లెపొంగు భరణి, కుక్కల సుధాకర్, పగిడికత్తుల రాంబాబు, మాదాసు ఆదాం, గుండెపోగు శ్రీను, గుడిపాటి ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికే నూతన బొగ్గు బ్లాక్‌లను కేటాయించాలి



*గోదావరిఖని, ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్రంలోని నూతన బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు ఆదివారం కలిసి వినతి పత్రం అందజేసి కోరారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ నూతన బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకి కేటాయించాలని, సంస్థ మనుగడని కాపాడాలని అన్నారు. సత్తుపల్లి ఓసిపి 3, ఇల్లందు ఓసిపి 3, గతంలో అనుమతినిచ్చిన తాడిచెర్ల గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని, వెంటనే ఉత్పత్తిని ప్రారంభించాలని, మణుగూరు పివికె 5, కెటికె ఓసి, ఇల్లందు ఓసిలలో బొగ్గు తీసే పనులను కాంట్రాక్టర్లతో చేయించాలని యాజమాన్య నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికుల ద్వారానే బొగ్గును తీయించాలని, కొత్త గనుల కోసం టెండర్లు వేయాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, దీనికి వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు సారయ్య, కందికట్ల వీరభద్రయ్య, వైవి రావు, మడ్డి ఎల్లయ్య, బ్రాంచ్ కార్యదర్శులు ఎస్కె బాజీ సైదా, ఆరెల్లి పోశం, జిగురు రవీందర్, ఎంఆర్సి రెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ తదితరులున్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఉచిత నెలనెలా వైద్య శిబిరం విజయవంతం



*నేలకొండపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:*

అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ (సిపిఎం కార్యాలయం) నందు ఉచితంగా నిర్వహించిన 27వ నెలనెలా వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో దాదాపు 158 మంది రోగులకు వైద్యులు వైద్య సేవలు అందించారు. వైద్య శిభిరంలో షుగర్, బిపిలతో పాటు ఇతర సాధారణ వ్యాధులకు డాక్టర్‌లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలను అందించారు. నెలకు సరిపడా మందులను కేవలం రూ.100లకే అందించారు. ఈ వైద్య శిభిరంలో మరొక 39 మందికి ఖమ్మం శరత్ మాక్స్ విజన్ వారిచే కంటి వైద్య పరీక్షలు చేసారు. ఈ సందర్భంగా ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిభిరంకు ప్రతి నెల విశేషంగా స్పందన లభిస్తున్నదని ఆయన చెప్పారు. సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిభిరంను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. వైద్య సేవలను అందించిన ఎండి, జనరల్ మెడిసన్ డాక్టర్ కొల్లి అనుదీప్, ఎంబిబిఎస్ డాక్టర్ కురెల్లి పవన్ కళ్యాణ్, వాలంటీర్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిపి చెకప్ చేసి మందులు వేసుకునే విధానంలో సేవలు అందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, స్దానిక ప్రభుత్వ ప్రాధమిక హస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనీల్‌కుమార్, వసుంధర ఒకేషనల్ విద్యార్దులకు ఎన్‌జిఆర్ ఫౌండేషన్ తరుపున ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ ఫౌండేషన్ సహాయ కార్యదర్శి చెరువు నర్సింహారావు, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, సభులు దండా సూర్యనారాయణ, ఎస్‌కే.జమాల్‌పాషా, షేక్‌అబ్దుల్, షేక్.అబ్దుల్‌రహీం, మంకెనపల్లి నర్సింహారావు, ఏలూరి కోదండ రామారావు, మల్లిఖార్జున్‌రావు, డి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలి



*నేలకొండపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:*

పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కూసుమంచి తహసీల్దార్ దాయనపల్లి కరుణ వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, న్యాయవాది మార్కపూడి కన్నాంబ, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకటరామారావు, ప్రధాన కార్యదర్శి గెల్లి వెంకటరమణగుప్తా, ఉపాధ్యక్షులు తెల్లగొర్ల లింగస్వామి, కోశాధికారి దండా రవీంద్రబాబు, మహిళా దినోత్సవం క్యాంప్ చైర్మన్ మచ్చా రేణుక, కోచైర్మన్ కొంగర ప్రభావతి, పాల్వాయి శ్రీదేవి, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ సభ్యులు గెల్లా జగన్‌మోహన్‌రావు, మచ్చా రఘుపతిరావు, పొన్నగాని శ్రీనివాసరావు, వల్లంచెట్ల భాస్కరరావు, యలమద్ది లెనిన్, భవనాసి దుర్గారావు, కొంగర నారాయణరావు, ఎర్ర సైదయ్య, పచ్చా తిరుపతయ్య, దేవరశెట్టి లక్ష్మణరావు, మందడి వెంకటేశ్వర్లు, భాస్కరరెడ్డి, షేక్.ఖాసీమ్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవలు ప్రజలకు మరింత చేరువ కావడానికి

# మౌలిక సదుపాయాల అభివృద్ధి ఎంతో అవసరం

**- జిల్లా కోర్టులో వెయిటింగ్ హాల్‌ను ప్రారంభించిన హైకోర్టు జడ్జి నందా సూరేపల్లి**







*కొత్తగూడెం లీగల్, మార్చి 9 - ప్రభాతవార్త:*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లి ఆదివారం నూతనంగా నిర్మించిన వెయిటింగ్ హాల్స్ ను ప్రారంభించారు. కోర్టుకు విచారణ నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించడానికి, న్యాయ సేవలకు మరింత వృద్ధి కలిగించేందుకు ఈ హాల్స్ ఎంతో ఉపయోగకరమని ఆమె అన్నారు. కోర్టు పనులు పూర్తి అయ్యేంతవరకు కక్షిదారులకు, న్యాయవాదులకు విశ్రాంతి కోసం వీటిని ఏర్పాటు చేయడం గొప్ప ముందడుగుగా అభివర్ణించారు. ఈ సందర్భంగా జస్టిస్ నందా సూరేపల్లి మాట్లాడుతూ, "న్యాయ సేవలు ప్రజలకు మరింత చేరువ కావడానికి మౌలిక సదుపాయాల అభివృద్ధి ఎంతో అవసరం. న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రభుత్వ న్యాయసేవల సంస్థల భాగస్వామ్యం ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉంది. న్యాయ సేవలను అందుబాటులోకి తేవడంలో, లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషిస్తున్నారు" అని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆర్బిట్రేషన్, మీడియేషన్, కన్సిలియేషన్ కేంద్రాల ఏర్పాట్ల వల్ల న్యాయ వ్యవస్థపై భారం తగ్గి, కేసుల విచారణ వేగంగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. న్యాయపరమైన వివాదాలను కోర్టు వెలుపల పరిష్కరించేందుకు ఈ విధానాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, ప్రజలు వీటిని ఎక్కువగా వినియోగించుకోవాలని సూచించారు. కాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు పరిధిలోని న్యాయస్థానాల్లో కేసుల విచారణకు వచ్చే పౌరులు, న్యాయవాదులకు సౌకర్యంగా ఉండే విధంగా ఈ వెయిటింగ్ హాల్స్ నిర్మించారని, న్యాయ సేవల విస్తరణలో ఇదొక ముఖ్యమైన అభివృద్ధి కృషిగా భావించవచ్చని పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బిరుదు రాజు రోహిత్ రాజు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి. భానుమతి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కే. సాయి శ్రీ, భద్రాచలం జూనియర్ సివిల్ జడ్జి శివ నాయక్, మణుగూరు జూనియర్ సివిల్ జడ్జి కె. సూరి రెడ్డి, దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ బి. భవాని తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ నేతృత్వంలోని న్యాయవాదుల బృందం హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎంఎస్ఆర్ రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు దూదిపాల రవికుమార్, మహమ్మద్ సాదిక్ పాషా, ఎస్. ప్రవీణ్ కుమార్, మహిళా ప్రతినిధి నల్లమల ప్రతిభ, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు, జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, జిల్లా న్యాయశాఖ సిబ్బంది అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, దీకొండ రవికుమార్ , ,లగడపాటి సురేష్, మీనా కుమారి, ప్రమీల కృష్ణకుమారి, యాదా రమణ, మల్లికార్జున్, సత్యనారాయణ, ఎస్. రామకృష్ణ, సిద్ధార్థ, జిల్లా కోర్టు సిస్టం ఆఫీసర్ నరేష్, కోర్టు సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్నల్ అభ్యర్థుల రాత పరీక్ష



*కొత్తగూడెం లీగల్, - ప్రభాతవార్త:*
సింగరేణి సంస్థ లో జూనియర్ మైనింగ్ ఆఫీసర్(ఈ1గ్రేడ్), జూనియర్ ఆఫీసర్( ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్, ఈ1గ్రేడ్) మరియు జూనియర్ సర్వే ఆఫీసర్(ఈ1గ్రేడ్) పోస్టుల భర్తీ కోసం అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న జూనియర్ మైనింగ్ ఆఫీసర్ (ఈ1గ్రేడ్), జూనియర్ ఆఫీసర్( ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్, ఈ1గ్రేడ్) మరియు జూనియర్ సర్వే ఆఫీసర్(ఈ1గ్రేడ్) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము సింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. జూనియర్ మైనింగ్ ఆఫీసర్(ఈ1గ్రేడ్) 87 ఖాళీలకు గాను అర్హులయిన 21 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 17 మంది అభ్యర్థులు హాజరయ్యారు. జూనియర్ ఆఫీసర్( ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్, ఈ1గ్రేడ్) 4 ఖాళీలకు గాను అర్హులయిన ఆరుగురు అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, ఐదు మంది అభ్యర్థులు హాజరయ్యారు. జూనియర్ సర్వే ఆఫీసర్(ఈ1గ్రేడ్) 64 ఖాళీలకు గాను అర్హులయిన 71 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 67 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం (ఈ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు మరియు జిఎం(పర్సనల్) ఈఈ, సిఎస్ఆర్ ఆర్‌సి బెనెడిక్ట్ నికోలస్ గార్లు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ మరియు సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం (ఈ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు మరియు జిఎం(పర్సనల్) ఈఈ, సిఎస్ఆర్ ఆర్‌సి బెనెడిక్ట్ నికోలస్, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, డిజిఎం(విజిలెన్స్) డి.వీరయ్య, పర్సనల్ మేనేజర్ కే..ప్రకాశ రావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యండి. జాకీర్ హుస్సేన్, విజిలెన్స్ ఆఫీసర్ జి.రాంచందర్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద మరియు ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో దోపిడి దొంగలు

**ఆంధ్ర, తమిళనాడు ప్రాంతానికి చెందిన నలుగురు దొంగలు**

*వైరా, ఫిబ్రవరి09,ప్రభాతవార్త:*
వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఏప్రిల్ 12న 9వ వార్డులో వృద్ధురాలిని కట్టి పడేసి ఇంట్లో రూ.15లక్షల బంగారాన్ని ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని విషయంలో వైరా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదే క్రమంలో పలు బృందాలుగా విడిపోయిన వైరా పోలీసులు గత 25 రోజులుగా పలు రాష్ట్రాల్లో ప్రాంతాల్లో పరనయటించి ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన నలుగురు నేరచరిత్ర కలిగిన దొంగల ముఠాను పోలీసులు అదుపులో తీసుకున్నట్లు సమాచారం. రాష్ట్రంలోనే ఎంతో సంచలనం సృష్టించిన వృద్ధురాలిని కట్టి పడేసి దొంగతనానికి పాల్పడిన ముఠాను పట్టుకునేందుకు వైరా ఏసిపి రెహమాన్ సిఐ సాగర్‌తో పాటు పలువురు ఎస్సైలు కేసులు చేదించేందుకు పెద్ద ఎత్తున రాత్రి పగలు తేడా లేకుండా విచారణ చేపట్టారు. జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు అత్యున్నత పరిజ్ఞానం టెక్నాలజీతో దోపిడికి పాల్పడిన ఆంధ్రాకు చెందిన ఇద్దరు వ్యక్తులు తమిళనాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులను ఆయా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో పోలీస్ బృందాలు పట్టుకున్నట్లు సమాచారం. ఇదే విషయమై దొంగతనానికి పాల్పడిన నిందితులను వైరాకు తీసుకురానున్నట్లు సమాచారం.

## వీకే ఓసి ప్రైవేటీకరణ ప్రయత్నాలను విరమించుకోవాలి

*రుద్రంపూర్, మార్చి 9 - ప్రభాతవార్త:*
వీకే ఓసి ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఆపకపోతే దశల వారి ఉద్యమాలకు శ్రీకారం చూడతామని రుద్రంపూర్ సిపిఐ పార్టీ సెక్రెటరీ తోట రాజు ఒక ప్రకటనలో అన్నారు, ఇప్పటికే సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని పనిచేస్తున్న కార్మికులు ఇక్కడ ఉన్న జీకే ఓ సి మూతపడడంతో ప్రత్యామ్నాయంగా సత్తుపల్లి నిర్వహిస్తున్నారని దీంతో ఈ ప్రాంతంలో వీరిపై ఆధారపడి ప్రత్యక్షంగా పరోక్షంగా జీవిస్తున్న వ్యాపారస్తులు ఇప్పటికే చేత కల పడ్డారని వీకే ఓసి వస్తే మళ్లీ కార్మిక ప్రాంతంలో పునర్ వైభోగం వస్తుందని ఆశతో ఉన్న వీరికి వీకే ఓసి ప్రైవేటుపరం చేస్తే తమ భవిష్యత్తు అంధకారమవుతుందని అంతేకాకుండా నిత్యం కార్మికులు రోజు సత్తుపల్లి వెళ్లి రావడం కష్టంగా మారిందని. వీ కే ఓ సి నీ ప్రైవేటుపరం చేసే ప్రయత్నాలను చూస్తూ ఊరుకోబోమని అగ్రిమెంట్ ప్రకారం కచ్చితంగా సింగరేణి సంస్థ నే బొగ్గు తీసి సంస్థకి కార్మికులకి న్యాయం చేయాలన్నారు. ఇప్పటికే కొత్త మైన్ లు రాక సింగరేణి సంస్థ పరిస్థితులు నానాటికీ దిగజారిపోతోంది అని చేతికి వచ్చిన వీ కే ఓ సి నీ సైతం ప్రైవేటు వారికి అప్పగిస్తే పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. యెట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ ను అడ్డుకునీ సంస్థను రక్షించుకునేందుకు పోరాడుతామని తెలిపారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

*కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 9 - ప్రభాతవార్త:*
సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## భగవద్గీత పోటీలు పిల్లల మేధాశక్తిని, సృజనాత్మకతను పెంపొందిస్తుంది



*కొత్తగూడెం టౌన్, మార్చి 9 - ప్రభాతవార్త:*
ఇస్కాన్ హరే కృష్ణ హరే రామ జూహు బొంబాయి వారి కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి, పాఠశాల స్థాయి భవద్గీత వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్ నిర్వహించారు. ఆర్కిడ్స్ పాఠశాల నుండి జిల్లా స్థాయిలో తొమ్మిదో తరగతి నుండి ప్రథమ బహుమతిని కలెక్టర్ జితేష్ వీ పాటిల్ చేతుల మీదుగా ఆదివారం జరిగిన సింగరేణి హైస్కూల్లో కొత్తగూడెం నందు జరిగిన ప్రధాన కార్యక్రమంలో మొదటి బహుమతి వేదవ్రతు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కిడ్స్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీదేవి, కరస్పాండెంట్ మరియు డైరెక్టర్ సాగర్, డైరెక్టర్ డిఎన్ఆర్ మరియు గైడ్ టీచర్ హరిత, రాధిక, రూప బండారి పాల్గొన్నారు.

## భక్తరామదాసు ధ్యాన మందిరంను సందర్శించిన జిల్లా జడ్జి

*నేలకొండపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరంను ఆదివారం జిల్లా జడ్జి గుంత రాజగోపాల్ కుటుంబ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు. భక్తరామదాసు జీవిత చరిత్ర వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. భక్తరామదాసు ఆడిటోరియంలో గల భక్తరామదాసు తైలవర్ణ చిత్రాలను వారు చూసారు. అలాగే, శ్రీభీమేశ్వరస్వామి దేవాలయం, శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం, శ్రీవైద్యనాథస్వామి దేవాలయంలను వారు సందర్శించి పూజలు చేసారు. అనంతరం, బౌద్ధస్థూపంను వారు సందర్శించి వివరాలును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి రాజగోపాల్ మాట్లాడుతూ ఆధ్యాత్మికతకు కేంద్రమైన నేలకొండపల్లి లోని ప్రాచీన దేవాలయాలను, బౌద్ధస్థూపంను సందర్శించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సౌమిత్రి రమేష్, పురాణం దివాకర్ తదితరులు పాల్గొన్నారు.